
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 240 | ది. 30-11-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 240 | Date : 30-11-2025 | Sunday | Pages : 8 | Rs.1/-


## సిఎస్ విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం..

**అమరావతి,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పోడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

## ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..

- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం
- రెండు కార్లు ఢీకొని ఐదుగురు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు.. ముగ్గురికి తీవ్ర గాయాలు



**అమరావతి,నవంబర్ 29 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు కార్లు వేగంగా ఢీకొన్న ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ హృదయ విదారక ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వార్త తెలియగానే సీఎం చంద్రబాబు స్పందించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు తక్షణమే అత్యుత్తమ వైద్య సహాయం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతులంతా కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారని అధికారులు గుర్తించి సీఎంకు నివేదించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## దిత్వా తుఫానుపై పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా చూడండి
- రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి
- రాయలసీమ,దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్



**విజయవాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుఫాను ప్రస్తుతం శ్రీలంక తీరంలో కారైకల్ కు 220 కి.మీలు,పుదుచ్చేరికి 330 కి.మీ,చెన్నైకి 430కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఇది గంటకు 7కి.మీ వేగంతో కదులుతోంది.ఈ తుఫాను ఆదివారం తెల్లవారు జామునకు తీవ్రవాయుగుండంగా మారి తమిళనాడు,పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉంది.ఈదిత్వా తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.అదే విధంగా ప్రకారం, నెల్లూరు,కడప,అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బాపట్ల,పల్నాడు,కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య,శ్రీసత్య సాయి,నెల్లూరు,బాపట్ల,ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రం లోనికి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అదే విధంగా ఆయాజిల్లాల పరిధిలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండే విధంగా విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్ ద్వారా తుఫాను సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు ద్వారా తెలియజేయాలని చెప్పారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. శిధిలావస్థలో ఉండే ఇళ్ళల్లోని వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి తగిన ముందుస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుఫాను వల్ల ఎక్కడైనా చెట్లు విరిగితే వెంటనే తొలగించడం, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్తు అంతరాయం జరిగితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండేలా ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని సూచించారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు,హోర్డింగ్స్ వద్ద ఉండకుండా ముందుస్తు హెచ్చరికలు జారీ చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీ రావు,అమరావతి భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా, ఎన్డిఆర్ఎఫ్ డైరెక్టర్,జలవనరులు, రక్షిత మంచినీటి సరఫరా శాఖల ఇఎన్సిలు,ఎస్పిడిసిఎల్, సిపిడిసిఎల్ సిఎండిలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పవన్ భద్రతకు ముప్పు.. రెక్కీ చేయించారా..?



**విజయవాడ, నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భద్రతకు ముప్పు వాటిల్లుతోందా.. అగంతకులు ఆయన మీద కుట్రలు చేస్తున్నారా అంటే అవుననే అంటున్నారు జనసైనికులు. ఈ మేరకు జనసేన పార్టీ తీవ్ర ఆందోళన చేస్తూ ఒక విషయాన్ని బయట పెట్టింది. మొన్న పవన్ కళ్యాణ్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి తోటల పరిశీలనకు వెళ్ళినప్పుడు ఒక ఘటన జరిగింది. పవన్ కళ్యాణ్ తోటలను పరిశీలిస్తున్న సమయంలో ఒక అగంతకుడు అత్యంత సమీపంలో కనిపించాడు. పవన్ కళ్యాణ్ కు చాలా దగ్గరలో అతని కదలికలు కనిపించాయి. ఇంతకీ అతను ఎవరు అనేది ఇప్పుడు జనసైనికుల్లో పెరిగిన ఆందోళన. ఎందుకంటే పవన్ కళ్యాణ్ సామాన్యమైన వ్యక్తి కాదు ఒక డిప్యూటీ సీఎం. ఆయన చుట్టూ పటిష్టమైన భద్రత ఉంటుంది అలాంటప్పుడు అంత ఈజీగా ఒక అగంతకుడు పవన్ దగ్గర దాకా ఎలా వెళ్లగలిగాడు. అతను జనసేన వ్యక్తి కాదు, అభిమాని అంతకన్నా కాదు. పోలీసులు, డిప్యూటీ సీఎం ఆఫీస్ ఆరా తీస్తే అతను రాజోలుకు చెందిన వైసిపి కార్యకర్త అని తేలింది. సాధారణంగా ఏపీలో వైసీపీ కార్యకర్తలు కూటమినేతల కార్యక్రమాలకు అస్సలు రారు. పైగా అతని కదలికలు కూడా చాలా అనుమానాస్పదంగా కనిపిస్తున్నాయి. ఒక అభిమానిగా అత్యుత్సాహంతో దగ్గరకు వచ్చినట్లు అస్సలు లేవు. దీంతో పవన్ భద్రతపై ఇప్పుడు ఆందోళన మొదలైంది. ఎందుకంటే ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాన్యులకు అతి దగ్గరగా వెళ్లి కలుస్తున్నారు. ప్రజల దగ్గరకు వెళ్తూ వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. అంతేగాని జగన్ లాగా పరదాలు కట్టుకొని ప్రజల్లోకి వెళ్ళట్లేదు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లాలంటే అతి భారీ భద్రతతో వెళ్లేవాడు. ప్రజలను కూడా దగ్గరగా కలిసేవాడు కాదు. రైతులను పరామర్శించాలన్నా సరే పొలాల మధ్య సెట్లు వేయించుకుని దూరం నుంచే రైతులతో మాట్లాడేవాడు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక అలాంటి పరదాలు, అతి భారీ భద్రతలు లేకుండా సాదాసీదాగా వెళుతూ ప్రజలతో మమేకమవుతున్నారు నేతలు. ఈ రకమైన పరిస్థితులు ఏపీకి ఇప్పుడు చాలా అవసరం. నేతలకు ప్రజలకు మధ్య ఎలాంటి అడ్డుగోడలు లేవని చెప్పాల్సిన అవసరం ఉంది. అందుకే కూటమినేతలు ఎలాంటి అడ్డుగోడలు పెట్టుకోకుండా ప్రజల దగ్గరికి వెళ్తూ వాళ్ల కోసమే తాము ఉన్నాం అనే భరోసా ఇస్తున్నారు. ఇలాంటి సమయంలో పవన్ కళ్యాణ్ ను వైసీపీ నేతలు ఈ మధ్య చాలా టార్గెట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా పవన్ కళ్యాణ్ టార్గెట్ గా అత్యంత దారుణంగా పోస్టులు పెడుతున్నారు.

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భద్రతకు ముప్పు వాటిల్లుతోందా..** అగంతకులు ఆయన మీద కుట్రలు చేస్తున్నారా అంటే అవుననే అంటున్నారు జనసైనికులు. ఈ మేరకు జనసేన పార్టీ తీవ్ర ఆందోళన చేస్తూ ఒక విషయాన్ని బయట పెట్టింది. మొన్న పవన్ కళ్యాణ్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి తోటల పరిశీలనకు వెళ్ళినప్పుడు ఒక ఘటన జరిగింది. పవన్ కళ్యాణ్ తోటలను పరిశీలిస్తున్న సమయంలో ఒక అగంతకుడు అత్యంత సమీపంలో కనిపించాడు. పవన్ కళ్యాణ్ కు చాలా దగ్గరలో అతని కదలికలు కనిపించాయి. ఇంతకీ అతను ఎవరు అనేది ఇప్పుడు జనసైనికుల్లో పెరిగిన ఆందోళన. ఎందుకంటే పవన్ కళ్యాణ్ సామాన్యమైన వ్యక్తి కాదు ఒక డిప్యూటీ సీఎం. ఆయన చుట్టూ పటిష్టమైన భద్రత ఉంటుంది అలాంటప్పుడు అంత ఈజీగా ఒక అగంతకుడు పవన్ దగ్గర దాకా ఎలా వెళ్లగలిగాడు. అతను జనసేన వ్యక్తి కాదు, అభిమాని అంతకన్నా కాదు. పోలీసులు, డిప్యూటీ సీఎం ఆఫీస్ ఆరా తీస్తే అతను రాజోలుకు చెందిన వైసిపి కార్యకర్త అని తేలింది.

## ఏపీకి కొత్త సీఎస్ గా జి.సాయిప్రసాద్ 2026 మార్చి నుంచి బాధ్యతలు



**అమరావతి,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## ప్రణాళికతో గృహ నిర్మాణ లక్ష్యాలు సాధించాలి

- ప్రణాళిక బద్ధంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పనిచేయాలి
- లక్ష్యసాధనలో పురోగతి సాధించాలి
- ఇచ్చిన టార్గెట్ సకాలంలో పూర్తి చేయకపోతే చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదు
- రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి..

**నూజివీడు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గృహనిర్మాణ పనులు ప్రగతిపై హౌసింగ్, మండల అధికారులతో వర్సువల్లో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,జిల్లా, మరియు నియోజక వర్గంలోని నాలుగు మండలాలతో పాటు పట్టనంలో నిర్మించే గృహ నిర్మాణాల ప్రగతి పనులపై ఒక్కొక్కటిగా అధికారులతో సమీక్షించిన మంత్రికి గృహనిర్మాణం పై కొన్ని సమస్యలు మంత్రి దృష్టికి తీసుకుని రాగా తక్షణమే పరిస్కార మార్గం చూడలని అధికారులకు ఆదేశించిన మంత్రి, ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రణాళిక బద్ధంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పనిచేయాలన్నారు.నియోజకవర్గంలో గతంలో తాము ఇచ్చిన ఇళ్ల నిర్మాణ స్కీం టార్గెట్ ఎందుకు పూర్తి చేయలేక పోయారని అధికారులను నిలదీశారు. నిర్దేశించిన సమయానికి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే తగిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.జిల్లాలో నియోజక వర్గంలో ఎన్ని ఇళ్ళు నిర్మించారు, ఇంకా ఎన్ని నిర్మించవలసి ఉంది అని మంత్రి ప్రశ్నించగా సమగ్ర వివరాలు అధికారుల దగ్గర లేకపోడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందజేయకపోతే అంతిమంగా లబ్ధిదారుడు నష్టపోతాడని ఇచ్చిన



టార్గెట్ నిర్ణీత సమయంలో పూర్తి చేయడంలో అలసత్యం ,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి నగదు సకాలంలో అందించాలని సరైన సమయంలో సొమ్ము అందకపోతే ఇళ్ళు నిర్మించే లబ్దిదారుడు నష్టపోతాడని ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా చూసే బాధ్యత మీదేనన్నారు. జిల్లా గృహనిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమన్వయంతో అందరూ కలసి పనిచేసి మీకు ఇచ్చిన టార్గెట్ను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని గృహనిర్మాణ అధికారులను ఆదేశించారు. గ్రామనాయకులతో కోఆర్డినేట్ చేసుకొని లబ్ధిదారుకు సకాలంలో గృహాలు నిర్మించేలా పర్యావేక్షణ చేయాలన్నారు, నిబంధనలు అనుసరించి పక్కా గృహాలు నిర్మించాలని అధికారులకు ఆదేశించారు, ఎస్, సి, బి, సి,లకు అదనంగా రూ,50 వేలు ప్రభుత్వం అందిస్తుందని గృహాలు నిర్ణీత సమయంలో నిర్మించాలని అధికారులకు చూసించిన మంత్రి.,లబ్ధిదారులకు సిమెంట్, ఇసుక తో పాటు డ్వాక్రా మహిళలకు అదనంగా రూ,35 వేలు ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొనే విధంగా లబ్ధిదారులకు అధికారులు అవగహన కల్పించాలని మంత్రి ఆదేశించారు, ప్రధానిమంత్రి ఆవాస్ యోజన పథకంలో నిర్మించే గృహ నిర్మాణాలు నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని మంత్రి అన్నారు,రేపటితో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం లో ఇళ్లకు అర్జీ చేసే గడువు ముగుస్తుందని వాటికి జిల్లాలో ఎందమంది దరఖాస్తులు పెట్టుకున్నారు ఎంతమంది లబ్ధిదారులను ఎంపిక చేశారని ప్రశ్నించిన మంత్రి. పేదవారికి సకాలంలో పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వ అధికారుల పై ఉందని మంత్రి పేర్కొన్నారు, క్షేత్ర స్థాయిలో పరిశీలించి హర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించిన మంత్రి, గత ప్రభుత్వంలో ఇచ్చిన 2సెంట్ల ఇంటి స్థలం గ్రౌండింగ్ కానీ పక్షంలో 3 సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని ఆదేశించారు,మిగిలిన ఇళ్ల నిర్మాణం త్వరలో పూర్తి చేసి నియోజకవర్గంలో గృహప్రవేశాలు చేయాలన్నారు, హర్హులైన అందరికీ ఇంటి ఋణం మంజూరు చేయాలని అధికారులకు చూసించారు, హర్హత లేకుండా ఇంటి స్థలం పొందిన పట్టాలన్ని రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు,కొత్తగా నిర్మించే గృహాలకు విద్యుత్,రహదారులు, మంచినీటి సదుపాయాలు, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో అందేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు, విధి నిర్వహణలో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు, ఈ సమావేశంలో గృహనిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు , వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 145 /2024
in
O.S.No.129 /2022

Between:
ఆవుల వెంకటకుమారి ------D. Hr
మరియు
బెజవాడ రాజేంద్ర ప్రసాద్ వగైరా ------J.Drs

TO.,
**2వ** J.Dr : బెజవాడ అశ్వనీ కుమార్, S/o.రాజేంద్ర ప్రసాద్ , R/o.చిన్నాపురం గ్రామం, బందరు మండలం,కృష్ణా జిల్లా.

పై నెంబరు E.P. లో 2వ J.Dr అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది 22.12.2025 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం.10.30ని. లకుపై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేది :22.12.2025**

**పేర్ని సురేష్ బాబు**
**D. Hr తరపున న్యాయవాది,**
**మచిలీపట్నం.**
**సెల్ : 9346422969**


## దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు

**అమరావతి, నవంబర్ 29 (వార్తాప్రభ) :** దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. ఇండిగో, ఎయిరిండియా సంస్థలు ఇప్పటికే ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో వివిధ జిల్లాలకు నడిచే 54 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు చెన్నై విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయానికి బయలుదేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను పరిశీలించుకోవాలని ఎయిరిండియా, ఇండిగో సూచించాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెన్నైతో సహా దక్షిణాది నగరాల నుంచి రాకపోకలు సాగించే సర్వీసులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా అప్రమత్తమైంది.

## 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క



**హైదరాబాద్,నవంబర్ 29 (వార్తాప్రభ) :** విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని అన్నారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సీఎం, కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలని, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని వెల్లడించారు. ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని, పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని వివరించారు. ఏటా 10 శాతం పవర్ గ్రోత్ : 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని, ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరో స్థానంలో ఉందని గుర్తు చేశారు.

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన

### –రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**తాడేపల్లి/అమరావతి,నవంబర్ 29 (వార్తాప్రభ) :** బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నా మన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేప ల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నా మన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులు దొర వంశగా పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్నికులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్ లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లుకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వృత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా బీసీ కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇలా అన్నివిధాలా బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర(దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. అధికారంలోకి రాగానే, దొమ్మరకు బదులు గౌరవప్రదంగా సంభోదించేలా జీవో తీసుకొస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, దొర వంశ(దొమ్మర)గా పేర్కొంటూ కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తంచేశారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట ఆపద్బంధువు

- ఆర్థిక సంక్షోభంలో కూడా ఏడాదిన్నర కాలంలోనే 3.5 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ
- 67 మంది లబ్ధిదారులకు 34.34 లక్షలు



**నందిగామ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఆర్థిక సంక్షోభాల మధ్య కూడా పేదల పరిస్థితులపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం. ఏడాదిన్నర కాలంలోనే సీఎం సహాయ నిధి ద్వారా మూడున్నర కోట్ల రూపాయల చెక్కులను ప్రజలకు అందజేసిందని ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తగిన సౌమ్య తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 34,34,792 రూపాయలు విలువగల చెక్కులను నియోజకవర్గంలోని 67 మంది లబ్ధిదారులకు తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పేదలు, వికలాంగులు, వృద్ధులు, సామాన్య ప్రజలు తదితరులకు ఈ సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం తన సంక్షోభ నిర్వహణా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందని ఆమె పేర్కొన్నారు. "ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఉంది. ఆర్థిక కష్టాలు ఉన్నా, సీఎం సహాయ నిధి ద్వారా ప్రతి అవసరానికి సహాయం చేస్తాము" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఈ సహాయానికి లబ్ధిదారులు తమ సంతోషం వ్యక్తం చేస్తూ,కూటమి ప్రభుత్వానికి,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,డీసీ చైర్మన్లు,స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితునికి రూ.30 వేలు అందచేసిన గుడ్ సీడ్ రమణారావు



**అమలాపురం,నవంబర్ 29 (వార్తాప్రభ) :** దీపావళి బాణాసంచా పేలి గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న అమలాపురం తొమ్మిదవ వార్డుకు చెందిన కుంచే రమేష్ కుమారుడు రణదీప్ దాస్ ను శనివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసీపీ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. బాధితుడు రమేష్ కు వైద్యం నిమిత్తం రూ.30 ఆర్థిక సహాయాన్ని రమణారావు అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాయం అందించిన రమణారావుకు రమేష్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,మాకే సిద్దు,గూటం సాయి,గంటి చిరంజీవి,కంచర్ల జాన్సన్,గంటా లక్ష్మీ ప్రసాద్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెడన నియోజకవర్గానికి రానున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు



**పెడన,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఈనెల 30 తేదీన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సెక్రటరీ, మహారాష్ట్ర కో-ఇంచార్జ్ అబ్జర్వర్ సంజయ్ దత్ తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు పెడన నియోజకవర్గానికి రానున్నారని పీసీసీ బీసీ సెల్ అధ్యక్షులు సొంటి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీసీసీ అబ్జర్వర్ మాజీ ఎమ్మెల్యే ఎలిజా పిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి ప్రకాశం మాజీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిఅర్షద్ పెడన నియోజకవర్గం బంటుమిల్లి గ్రామానికి రానున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శొంఠి నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడం లక్ష్యంగామీడియా సోదరులు డాక్టర్లు లాయర్లు, బీసీ సంఘాలు ఎస్సీ సంఘాలు మైనార్టీ సంఘాలు వివిధ సంఘాల ప్రతినిధులు ఇంటెలెక్చ్యువల్స్‌తో ముఖాముఖి చర్చలు నిర్వహించనున్నారు. పార్టీ భవిష్యత్ దిశ బలోపేతం ప్రజలలోకి చేరే విధానాలు ఆర్గనైజేషన్ అభివృద్ధికి సంబంధించిన మీ సూచనలు సలహాలు అభిప్రాయాలు స్వీకరించబడతాయి. పెడన నియోజకవర్గంలోని కార్యకర్తలు విలువైన అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా నాగరాజు కోరారు.

## గన్నవరం లో ఉత్సాహం గా ఉపాధ్యాయుల క్రీడలు



**గన్నవరం, నవంబర్ 29 (వార్తాప్రభ) :** గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో శనివారం నాడు ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడలు ప్రారంభమైనాయి. పురుషులకు, క్రికెట్, మహిళలకు త్రో బాల్ నందు పోటీలు పెట్టడం జరిగింది. ఈ పోటీలను గన్నవరం మండల విద్యా శాఖధికారిణి కమల ప్రారంభించారు. గన్నవరం మండల చుట్టు ప్రక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు గన్నవరం మండల క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు తెలిపారు. ప్రారంభ కార్యక్రమం లో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ. సునీల, విద్య కమిటీ చైర్ పర్సన్ సి. హెచ్. సుచరిత జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు,వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, షేక్ మీరా సాహెబ్, సి. హెచ్ బాల కృష్ణ, గీత, టాన్య గిరి, శ్రీదేవి, శాంతి తదితరులు హాజరైనారు.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ గేమ్స్ కి సెలెక్ట్ అయిన శ్రీ లక్ష్మీ యాదవ్



**గుంటూరు, నవంబర్ 29 (వార్తాప్రభ) :** మట్టిలో మాణిక్యం చిరు వయసులోనే అంచలంచెలుగా ఎదుగుతుంది తాడి బోయిన శ్రీ లక్ష్మీ యాదవ్.వీరు గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామం, జడ్పీ హైస్కూల్లో చదువుకొని హైస్కూల్ ఫస్ట్ వచ్చిన శ్రీలక్ష్మి ఇప్పుడు ఇంటర్ ఫస్టియర్ ఎస్ఎస్పీ కాలేజీ నంబూరు లో చదువుతుంది. తాడిబోయిన శ్రీలక్ష్మి బీహార్ లో జరిగిన నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. జూన్ లో జరిగిన వికసిత్ భారత్ ప్రేరణ ప్రోగ్రాంలో ఓడోదార్ లో పాల్గొనడం జరిగింది. నవంబర్ లో అనంతపూర్ లో జరిగిన నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. డిసెంబర్ లో జరిగిన బాలల హక్కులు, బాల్య వివాహాలు సెమినార్ కు ఢిల్లీ వెళ్లి రావడం జరిగింది. వినియోగదారులు దినోత్సవ సందర్భంగా డిబేట్ లో జోనల్లో సెకండ్ రావటం జరిగింది. జాయింట్ కలెక్టర్ చేతుల మీదగా మెమొంటో తీసుకోవడం జరిగింది. ఉప్పలపాడు జడ్పీజీ స్కూల్ కి వచ్చిన గుంటూరు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా శ్రీ లక్ష్మి నీ అభినందించటం జరిగింది. జోనల్ లెవెల్ లో జరిగిన డిబెట్ లో సర్టిఫికెట్ వచ్చిన సందర్భంగా డిఈఓ చేతుల మీదుగా మెమెంటు అందుకోవటం జరిగింది. అటు ఆటల్లోనూ, సాంస్కృత కార్యక్రమాలలోనూ స్కూల్లోనూ ఫస్ట్ రావటం జరిగింది. శ్రీలక్ష్మిని తాడి బోయిన శ్రీనివాసరావు, తాడి బోయిన తాతారావు యాదవ్, గ్రామ ప్రజలు, కాలేజీ ప్రిన్సిపల్ మరియు కాలేజీ డైరెక్టర్ టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి అటు దేశానికి రాష్ట్రానికి ఊరికి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఎవరైనా స్పాన్సర్స్ సహాయ సహకారాలు అందిస్తే సివిల్స్ కి ప్రిపేర్ అయ్యి దేశానికి సేవ చేయాలని తన లక్ష్యంగా పెట్టుకొని చదువుకుంటానని తాడి బోయిన శ్రీలక్ష్మి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇండియా నేషనల్ టీం కి సెలెక్ట్ అయ్యి, దేశానికి రాష్ట్రానికి గ్రామానికి పేరు తీసుకొస్తానని ఆత్మవిశ్వాసాన్ని పేరుకుంటున్న శ్రీలక్ష్మి కి అభినందనలు.

# రైతు బజారు ఏర్పాటు చేయండి.. ప్రజా దర్బార్ కు వినతి పత్రం





**విస్సన్నపేట,నవంబర్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సూర్యుడు స్వచ్ఛంద సేవా సంస్థ ఒక వినతి పత్రాన్ని అందించింది. పలు గ్రామాలలో ఉన్న చుక్కల భూములను కొనుగోలు అమ్మకాలకు అవకాశం కల్పించే విధంగా చుక్కలు తొలగించాలని పలు దరఖాస్తులు చేశారు. పింఛన్లు పాస్ బుక్కులు నివేశ స్థలాలు, గృహ రుణాలు తదితరాల దరఖాస్తులు రెండు వందలకు పైగా వెలువల వచ్చాయి. త్వరితగతిన పరిష్కరించాలని శాసనసభ్యులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎస్ ఐ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో శశి కుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి గ్రేడ్ వన్ హరికృష్ణ కుమార్,ఏపీఎం జమలయ్య, ఏపీవో రామారావు ఇతర శాఖల అధికారులు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడలో కరూర్ వైశ్యా బ్యాంక్ నూతన శాఖ ఏర్పాటు



**కాకినాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** కాకినాడలోని సర్పవరం జంక్షన్ వద్ద కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) నూతన శాఖను ఏర్పాటు చేశారు. కాకినాడ ఎఎస్?పి దేవరాజ్ పాటిల్, మౌర్యా హాస్పిటల్ కు చెందిన డాక్టర్ పుల్ల దేవి స్వప్నిక ముఖ్య అతిథులుగా హాజరై కేవీబీ నూతన శాఖను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవీబీ నూతన శాఖ ఏర్పాటు ద్వారా కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కరూర్ వైశ్యా బ్యాంక్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ కొత్త శాఖలో ఖాతాలు, డిపాజిట్లు, రుణాలు, కరెంట్, సేవింగ్స్ ఖాతాలతో సహా సమగ్ర బ్యాంకింగ్ సేవలని అందించనున్నాయన్నారు. రిటైల్, సంస్థాగతమైన, వినియోగదారు రుణం వంటి వివిధరకాల ప్రత్యేక అవసరాలకి తగిన విధంగా రూపుదిద్దిన ఆర్థిక ఉత్పత్తుల్ని ఖాతాదారులు వీటిద్వారా పొందవచ్చు అన్నారు. అన్ని ప్రాథమిక, ప్రత్యేకించిన బ్యాంకింగ్ లావాదేవీలని ఒకేచోట సమర్థవంతంగా పొందే అవకాశం వుంటుందన్నారు. "కాకినాడలో కొత్త శాఖని ప్రారంభించడం, ఆంధ్రప్రదేశ్ లో మా కార్యకలాపాలని విస్తరించడం అనేవి మార్కెట్లో మా ఉనికిని పెంచుకోవడంలో, ఈ ప్రాంతంలో అద్భుతమైన బ్యాంకింగ్ సేవలు అందించడంలో మా నిబద్ధతని తెలియచేస్తాయన్నారు. కరూర్ వైశ్యా బ్యాంక్ కి ఆంధ్రప్రదేశ్ చాలా ముఖ్యమైనదని, ఇక్కడ ప్రజల ఆర్థిక అవసరాలని తీర్చడం పై తాము దృష్టినిలిపి పనిచేస్తున్నాం అని, ఇక్కడ మా నిరంతర ప్రగతి, మా వ్యాపార ప్రయోజనాలకి, భవిష్యత్ లక్ష్యాలకి ఈ మార్కెట్ ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది అన్నారు. సాంప్రదాయిక శాఖ బ్యాంకింగ్ కి తోడుగా కేవీబీ విస్తృతమైన డిజిటల్ పరిష్కారాలనికూడా అందిస్తోందని, 150 ఫీచర్లతో ఆర్థిక, ఆర్థికేతర సేవలని సౌకర్యవంతంగా అందిస్తున్న కేవీబీ డిలైట్ మొబైల్ బ్యాంకింగ్ యాప్ ని, ఖాతాదారులకి మరింత సమర్థవంతంగా, సులభతరంగా వుండేలా మెరుగుపరచడమైనదన్నారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ తోపాటు, ఖాతాదారులు ఎక్కడ వున్నప్పటికీ ఆధునికమైన, భద్రమైన, ఇబ్బందులులేని రీతిలో వారి బ్యాంకింగ్ అవసరాలు తీరేలా బ్యాంక్ చూస్తోంది అని చెప్పారు.

# డిసెంబర్ 13న మాలల ఆత్మీయ సమారాధన



**అమలాపురం,నవంబర్ 29 (వార్తాప్రభ) :** అమలాపురంలో డిసెంబర్ 13న మాలల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఈ ఆత్మీయ సమావేశానికి సుమారు రెండు లక్షల మంది మాల సోదరీమణులు హాజరవుతారని దళిత ఐక్యవేదిక నాయకులు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అమలాపురం మండలం బట్నవెల్లి కామన గరువు బైపాస్ రోడ్డులో నిర్వహించే మాలల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మండలం నుండి మాల సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దళిత ఐక్యవేదిక నాయకులు డిబి లోక్,జంగా బాబురావు,ఇసుక పట్ల రఘుబాబు,గొల్ల పల్లి డేవిడ్,కాశి వెంకట్రావు, అయితాబత్తుల రాజశేఖర్, గెడ్డం సురేష్ బాబు,పెయ్యిల పరశురాముడు,బొంతు బాలరాజు, పెనుమాల చిట్టిబాబు, నాగరపు వెంకటేశ్వరరావు, దేవరపల్లి శాంతకుమార్, చింతా రామకృష్ణ,నక్కా చంద్రశేఖర్,ఈతకోట నగేష్,నాగబత్తుల కొండ,కప్పల శ్రీధర్,రొక్కల నాగేశ్వరరావు, ఉంఢ్రు బాబ్జి, మాకే సిద్దు, నక్కా సంపత్, ఉబ్బన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన జడ్పిటిసిలు



**విస్సన్నపేట,నవంబర్ 29 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ నిధులతో వర్క్ ల ప్రొసీడింగ్స్ ఇచ్చి వాటిని నిలుపుదల చేయటం పట్ల నల్ల రిబ్బన్లతో ఉమ్మడి కృష్ణ జిల్లా జడ్పిటిసిలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తిరువూరు నియోజకవర్గ పరిధిలో తిరువూరు జడ్పిటిసి వై రామచంద్ర రెడ్డి, గంపలగూడెం కోట సామ్యూల్, విస్సన్నపేట జడ్పిటిసి భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఏ కొండూరు భూక్యా గనియా మండలాల జడ్పిటిసిలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలకు మండలానికి 20 లక్షల చొప్పున నాలుగు మండలాలకు సుమారు 80 లక్షల వరకు మంజూరు చేసి నిలుపుదల చేయటం పట్ల నిరసన ప్రదర్శించినట్లు వారు చెప్పారు.

# పడిపూజ ఆహ్వాన పత్రం అందజేత



**తిరువూరు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** తిరువూరు జయ కృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు స్వామి స్వగృహంలో 30వ తారీకు ఆదివారం జరిగే అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరవ్వాలని ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు ని పడిపూజ ఆహ్వాన పత్రం అందజేసిన డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు

# ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్జీజిఓ ప్రధాన లక్ష్యం..

- ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటం.. ●ఎన్జీవో నేతలు డి.ఎస్.ఎన్.రెడ్డి, పి. రమేష్



**జగ్గయ్యపేట,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్జీజివో సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ లు తెలిపారు. జగ్గయపేట ఎన్జీఓ హోమ్ లో ఏపిఎన్జీజివో అసోసియేషన్ జగ్గయ్యపేట యూనిట్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలితం గా గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేయడం జరిగిందని, దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించడం హెల్త్ కార్డుల అమలు పై ఉన్న సమస్యలు పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. డిఏ మంజూరుకు సంబంధించిన జీవో విడుదలలో ఏర్పడిన ఇబ్బందులు, గందరగోళాన్ని ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి 24 గంటలలో జివోను సవరించిన ఘనత ఎన్జీఓ సంఘానిదే అని అన్నారు సవరించిన ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగులు, సిపిఎస్ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఒకే షెడ్యూలు లో మూడు విడతలుగా డీఏ బకాయిలు విడుదల చేయటం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు స్వాంతన కలిగించిన్నట్లయిందన్నారు. 2018 జూలైలో మూడు డిఏ అరియర్స్ బిల్లు, 2019 జనవరిలో మూడు డిఏ అరియర్స్ బిల్లులు ట్రెజరీకి సమర్పించిన ఇంత వరకు చెల్లింపులు లేవని 2019 జూలైలో డిఏ అరియర్స్ బిల్లులు సమర్పించే అవకాశం ఇవ్వలేదన్నారు. 2020 నుండి 2023 వరకు డిఏ అరియర్స్ బిల్లులు అనగా 11 డిఏ అరియర్స్ బిల్లులు పెండిరగ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దయనీయ పరిస్థితి కల్పించిందన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఉద్యోగులకు తల్లి లాంటిదని, గత 74 సంవత్సరాలుగా ఉద్యోగులకు సేవలు అందిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి మరింత చురుకైన పాత్ర పోషించడానికి నాయకులందరు కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి .రమేష్ మాట్లాడుతూ సభ్యత్వమనేది ఉద్యోగికి సంఘానికి మధ్య వారధ లాంటిదని నాయకత్వానికి ఉత్తేజం నిపుతుందన్నారు. పిఆర్సి కమిటీ, బకాయిల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మోషన్ ఇంక్రిమెంట్స్, 60 నుంచి 62 సంవత్సరాల ప్రభుత్వ రంగ సంస్థల గురుకుల పాఠశాలల పదవీ విరమణ పెంపు వంటి డిమాండ్లను సాధించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. ఎన్జీజివో అసోసియేషన్ జగ్గయపేట తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఆరెపల్లి కుమార్ సహాధ్యక్షులుగా బి.వెంకట్రావు ఉపాధ్యక్షులుగా ఎం.విజయ వర్ధన్ బి.పుల్లారావు పి.ధనుంజయ్ కార్యదర్శి గా టి.బాబూరావు సంయుక్త కార్యదర్శిలు గా ఎం.వామన నాయక్ కె.అశ్విని ప్రసాద్ ఎస్ కె మహబూబ్ సుభాని మహిళా సంయుక్త కార్యదర్శి గా బి.ఉషారాణి కోశాధికారి గా వి.శివ కోటేశ్వరావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ సహాయ ఎన్నికల అధికారి నజీరుద్దీన్ లు ప్రకటించారు. సమావేశంలో ఏపిఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సహ అధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు ఆర్ శ్రీనివాసరావు కంచికచర్ల యూనిట్ అధ్యక్షులు కె.శివారెడ్డి వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు కృషి చేయాలి: కలెక్టరు ఆర్ మహేష్



**అమలాపురం,నవంబర్ 29 (వార్తాప్రభ) :** విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కలిసి పనిచేసే ఉత్తమ అవకాశాన్ని మెగా పేరెంటి టీచర్ మీటింగ్ చక్కటి వేదికని జిల్లా కలెక్టరు ఆర్. మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 5 వ తేదీ శుక్రవారం మెగా పేరెంటి టీచర్ మీట్ 3.0 షెడ్యూల్ ప్రకారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి జిల్లా వ్యాప్తంగా విజయవంతం గావించాలన్నారు. తల్లి దండ్రులతో మమేకం కావాలని ఎఫ్ఎల్ఎన్, ఆపార్ ఐడి నమోదు తప్పనిసరన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు హాజరయ్యే విధంగా ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు కృషి చేసి చక్కగా నిర్వ హించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజయ్యే పెద్దలకు విద్యార్థులచే మర్యాద పూర్వకంగా స్వాగతం పలకాలని అనవసరంగా హంగామాలు నిర్వహించకుండా షెడ్యూల్ను నూటికి నూరు శాతం అనుకరించాలన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలతో పాఠశాలలను అలంకరణ చేయడం, శుభ్రతను పాటించడం, త్రాగునీటి వసతి,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం వంటి మౌళిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యే కంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు ఎఫ్ఎ,ఎ స్ఎ పరీక్షలలో సాధించిన మార్కులు, పాఠశాలకు హాజరు శాతం, విద్యార్థుల నడవడిక వంటి విషయా లను పిడియం సమావేశంలో తల్లిదండ్రులతో మమే కమై చర్చించాలని మార్గ నిర్దేశం చేశారు. ఇకపోతే ఎఫ్ఎల్ఎన్, ఆపార్ ఐడి నమోదు. విషయంలో ఎలాంటి ఉదాశీనత వద్దని, ఆయా విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరంగా చర్యలు ఉంటాయన్నా రు. త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వంద రోజుల ప్రణాళికను గురుతర బాధ్యతగా అమలు పరచాలన్నారు. రాబోవు కాలంలో అపార్ పైనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందన్నారు. అందువల్ల ఎస్ఎల్ఎన్, అపార్ ఐడి విషయాలలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల చదువు ప్రగతి వ్యక్తిగత అభివృద్ధి తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చిం చాలన్నారు. విద్యార్థుల తరగతి వారి ప్రగతి రిపో ర్టులు తల్లిదండ్రులతో పంచుకోవాలన్నారు బలాలు,బలహీనతలు గుర్తించి రాబోయే పరీక్షలకు ప్రత్యేక ప్రణాళికలు రచించాలన్నారు. వ్యక్తిత్వ అభివృద్ధి క్రమశిక్షణ విధానాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు డిజిటల్ లెర్నింగ్ టెక్నికల్ వినియోగం క్లాస్ రూమ్ లావాదేవీలు ఆన్లైన్ అసెస్మెంట్లు ఏఐ ఆధారిత విద్యాసాధనాల వినియోగం టాలెంట్ డెవలప్మెంట్ క్రీడలు కళలు సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తిని ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. పిల్లల మానసిక ఆరోగ్యం భద్రతా ప్రమాణాలు సంక్షేమ కార్యక్రమాలుపై తల్లిదండ్రులకు సూచనలు చేయా లన్నారు తల్లిదండ్రుల భాగ స్వామ్యం విద్యార్థుల విజయానికి అత్యంత కీలకమన్నారు మెగా పేటీఎం ద్వారా విద్యార్థుల భవి ష్యత్తు కోసం పనిచేసే ఉత్తమ అవకాశాన్ని అం దించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని చర్చలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం 5 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు మెగా పేరెంటు సమావేశం ఉంటుందన్నారు. విద్యా ర్థులు తల్లిదండ్రులు పూర్వపు విద్యార్థులు హాజరవుతారన్నారు మొదటి 80 నిమిషాలు ఎఫ్ఎల్ఎం అసెస్మెంట్ బుక్లెట్ పై సమీక్ష ఉం టుందన్నారు. గ్రంథాలయ పుస్తకాలను ప్రదర్శిస్తార న్నారు తదుపరి 10 నిమిషాలు పాఠశాలకు ప్రభుత్వ పరంగా ఓనగూరిన సదుపాయాలపై అభి వృద్ధి అంశాలపై సమీక్షిస్తారన్నారు. అదేవిధంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు తల్లిదండ్రులు టీచర్లు విద్యార్థినీ విద్యా ర్థుల భవిష్యత్తు గురించి విస్తృతంగా చర్చిస్తారన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం ద్వారా సహ పంక్తి భోజనం నిర్వహించా లని ఆయన ప్రకటనలో తెలిపారు.

# భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**సీబీసీ రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి విద్యార్థులతో మాటామంతి**






హైదరాబాద్ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి): కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (కేఎంఈఎస్) అధ్యక్షులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి శనివారం సందర్శించారు. జస్టిస్ రెడ్డితో పాటు సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరం ఏ150 సమాచార ప్యానెల్‌లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులకు రాజ్యాంగ ఇతివృత్తాలను ఆకర్షణీయంగా, సమాచారం అందించే విధంగా ప్రదర్శించడానికి చేసిన ప్రయత్నాలను ఆయన అభినందించారు. కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ లా (కేఎంసీఎల్) విద్యార్థులనుద్దేశించి ప్రసంగించిన జస్టిస్ నరసింహా రెడ్డి భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ చేసిన అద్భుత కృషికి ఫలితంగా రాజ్యాంగాన్ని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం అనుకూలతే దాని గొప్ప బలం అన్న జస్టిస్ నరసింహా రెడ్డి... సాంకేతికత, న్యాయం అందించడం, పరిపాలన, సంక్షేమం సహా అభివృద్ధి చెందుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా దానిని మార్చుకోవచ్చని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులను భారత ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువుగా అభివర్ణించిన జస్టిస్ నరసింహా రెడ్డి... పౌరులు తమ ప్రాథమిక విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఈ హక్కులు అర్థవంతంగా ఉంటాయని అన్నారు. భారత్ ఇప్పుడు దాని శాస్త్రీయ, ఆర్థిక విజయాల కోసం మాత్రమే కాకుండా సహనం, బలమైన కుటుంబ వ్యవస్థలు, యోగా వంటి సామాజిక విలువల కోసం కూడా ప్రపంచ గౌరవాన్ని పొందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడినీ సమానంగా చూడాలనీ, సోదర భావంతో పనిచేయాలని జస్టిస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాటామంతీలో వారు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎంఈఎస్ కార్యదర్శి ఎ.వి. సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి బి. శ్రీధర్ రెడ్డి, కేఎంసీఎల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి అక్కపెద్ది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసులను ఘనంగా సన్మానించిన రాచకొండ సిపి .

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాచకొండ సిపి సుధీర్ బాబు .**






ఎల్బీనగర్/ వార్తప్రభ(నవంబర్ 29):రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కి దీర్ఘకాలం సేవలందించిన అధికారులు ఎస్. నిరంజన్ (ఎఎస్ఐ, చైతన్యపురి), ఎన్. మన్మధ్ కుమార్ (ఏఆర్ మఎస్ఐ,అంబర్‌పేట్), ఎన్. ప్రసాద్ రావు (హెడ్ కానిస్టేబుల్, సీపీ ఆఫీస్) రిటైర్మెంట్ సందర్భంగా సీపీ సుధీర్ బాబు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు విధులు సవాళ్లతో నిండినవని, క్రమశిక్షణతో సేవలందించిన వీరిని అభినందించారు. రిటైర్మెంట్ తర్వాత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచిస్తూ, పెన్షన్ ప్రయోజనాలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అడ్మిన్ డీసీపీ ఇందిరా,అడిషనల్ డీసీపీ శివకుమార్ సహా పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





శేరిలింగంపల్లి,నవంబర్ 29 (వార్తాప్రభ):మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి శ్రీలేఖన తన ప్రదర్శనలో భక్తరామదాసు కీర్తన,అన్నమాచార్య కీర్తన,అంబ శాంభవి,రారా రాజీవ్ లోచన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో జ్యోతి రెడ్డి,జ్యోతి కళాక్షేత్రం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకామాల,గణపతి,రాజశ్రీశబ్దం, బృందావన తిల్లాన,మండూకాశబ్దం,దశావతార శబ్దం,తారంగం అంశాలను తారస రెడ్డి,అదితిరి,అక్షర,హర్షిత, తనుశ్రీ ,యువశ్రీ, సర్వాణి,హాదేవి ,దేవాంశ,మాన్విత, మిధున,తన్మయి,జెస్విత,తార,చిన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# నాటి "కేసీఆర్ దీక్ష" ఫలితమే నేటి తెలంగాణ!!

**● 14 ఏళ్ల గులాబి పోరాటంతో సిద్ధించిన తెలంగాణ ● బంగారు తెలంగాణకు బాటలు వేసిన జాతిపిత కెసిఆర్ ● పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టిన కాంగ్రెస్ 420 హామీలు ● బిఆర్ఎస్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి**





పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)నాటి "కేసీఆర్ దీక్ష" ఫలితమే నేటి తెలంగాణ అని బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం, కేసీఆర్ దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు హరీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.....14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర సమితి, కల్వకుంట చంద్రశేఖర రావు గులాబీ పోరాటంతో తెలంగాణ సిద్ధించినదని అన్నారు. బంగారు తెలంగాణకు బాటలు వేసిన జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు. పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టినవి కాంగ్రెస్ 420 హామీలు అని ఆరోపణలు చేశారు. ఏ ఒక్క హామీని సైతం పూర్తిగా అమలు చేయలేని కాంగ్రెస్ రానున్న రోజుల్లో తెలంగాణలో భూస్థాపితం అవుతుందని, తెలంగాణకు కెసిఆర్ పాలననే శ్రీరామ రక్ష అని ప్రజలు తమ విశ్వాసం వెలిబుచ్చుచుండడం మార్పునకు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవంబర్ 29 తెలంగాణ చరిత్ర!!

**● కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితం తెలంగాణ ● ప్రజల చిరకాల వాంఛ తీరుతుందని విశ్వసించిన రోజు ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**





పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)నవంబర్ 29వ తేదీకి తెలంగాణ చరిత్ర కలదని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ దీక్షా దివస్ పేరిట కార్యక్రమాల నిర్వహణ పిలుపుమేర ఆ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చందర్ హాజరై అమర వీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా చందర్ మీడియాతో మాట్లాడుతూ......కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే తెలంగాణ అని తెలిపారు. ప్రజల చిరకాల వాంఛ తీరుతుందని విశ్వసించిన రోజు అని దేశ రాజధాని ఢిల్లీని వణికించిన రోజు అని అన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ సాధించి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుంది అని అన్నారు. త్యాగాల పునాదుల మీద సాధించుకున్న నేటి తెలంగాణ కాంగ్రెస్ అసత్యపు హామీలతో అన్ని రంగాల్లో, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి త్వరలోనే తెలంగాణ జాతిపిత కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలకు పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లలో దళితులకు తీవ్ర అన్యాయం-వేల్పుల భాస్కర్




భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్థానిక సంస్థల ఎన్నికలకు కేటాయించిన సర్పంచ్ మరియు వార్డుల రిజర్వేషన్లలో సుజాతనగర్ మండల దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని మాదిగ ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు, సుజాతనగర్ మండల కేంద్రంలో శనివారం నాడు జరిగిన ఐక్యవేదిక సమావేశంలో రిజర్వేషన్ల విషయంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో గతంలో కంటే ఇప్పటి రిజర్వేషన్లలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, గతంలో మండల ప్రాంతంలో ఒకటి రెండు చోట్ల సర్పంచులకు ఎస్సీలకు అవకాశం ఉండేదని, ఈసారి అది పూర్తిగా లేకుండా పోయిందని అన్నారు, మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలకు గాను కార్పొరేషన్ లో ఏడు విలీనం కాగా మిగతా 13 గ్రామ పంచాయతీలకు మొత్తం ఎస్టీలకు కేటాయించారని కనీసం వార్డులకు కూడా దళితులకు పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని, గతంలో ఉన్న ఎస్సీ వార్డులు కూడా ఇప్పుడు ఎస్టీలకు కేటాయించారని అందులో నామినేషన్ వేయడానికి కూడా ఒక ఎస్టి ఓటర్ లేరని ఆరోపించారు, స్థానిక దళిత జీవన సరళిని కూడా పరిగణలోకి తీసుకోవాలని, దళిత సమాజం రాజకీయ అభ్యున్నతి లోకి రావాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, తమ ఆవేదనను కలెక్టర్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు సిరిగిరి మురళి, ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులు అంగిశెట్టి రామకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,పసుపులేటి తిరుపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా.

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, నవంబర్ 29, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 132 - జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారం లో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు అయిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్నాని మారుతి సాగర్,టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యు జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యు జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్,ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు కార్పొరేటర్ రాగం నాగేందర్ ఘన సత్కారం





శేరిలింగంపల్లి,నవంబర్ 29 (వార్తాప్రభ):అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అఖండ మెజారిటీతో శాసనసభ్యుడిగా ఎన్నికై యాదవ జాతికి కిరీటం చేర్చిన వల్లాల నవీన్ యాదవ్ కొరకు నిర్వహించిన సన్మాన మహోత్సవానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్,ఆర్ లక్ష్మణ్ యాదవ్,రవీందర్ యాదవ్,గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్,గడ్డం రవి యాదవ్,పాములేటి యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## పదవి విరమణ అనేది వయసుకు మాత్రమే. ... ప్రజాసేవకు కాదు

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, నవంబర్ 29, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 132 - జీడిమెట్ల డివిజన్ స్వాగత్ గ్రాండ్ హోటల్ నందు నిర్వహించిన కుత్బుల్లాపూర్ సర్కిల్ టాక్స్ ఇన్స్పెక్టర్ మెండు శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మెండు శ్రీనివాస్ రెడ్డి - విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుదీర్ఘ కాలం దాదాపు 40 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో వారి సేవలను అందించి ట్యాక్స్ ఇన్స్పెక్టర్ గా పదవీ విరమణ పొందిన శ్రీనివాస్ రెడ్డి కీ వయసురీత్యా మాత్రమే పదవీ విరమణ అని, ప్రజా సేవకు పదవి విరమణ ఉండదని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ - గాజుల రామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి.

**మున్సిపల్ జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి**



శేరిలింగంపల్లి,నవంబర్ 29 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం,ఖాజాగుడ కుమ్మరి బస్తీ,నానక్ రామ్ గుడా,కేశవ నగర్,నేతాజీ నగర్,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని,స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు రాజు,శ్రీను,గోవిందా తదితరులు పాల్గొన్నారు

## కారు పార్టీ వీడి కాంగ్రెస్ లోకి చేరిన కార్యకర్తలు

**అచ్చు తండా బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**



తొర్రూరు నవంబర్ 29(వార్తా ప్రభ)తొర్రురు మండలం హాచ్చు తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ భిక్షపతి కారు పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రామాల యొక్క అభివృద్ధి ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. అనంతరం బానోత్ బిక్షపతి మాట్లాడుతూ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జ్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి పనులు ఆకట్టుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. అనంతరం బిక్షపతిని కాంగ్రెస్ కండువా కప్పి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు.

# ఎడిటోరియల్

## విజయ్ సాయిని అంత మాట అనేసిన అంబటి

వైసీపీ మాజీ నేత, మాజీ రాజకీయ నాయకుడు అయిన వి విజయసాయిరెడ్డి గురించి రాజకీయాల పట్ల అవగాహన ఉన్న వారికి బాగానే తెలుసు. ఆయన దాదాపుగా పుష్కర కాలం పాటు ఏపీ రాజకీయాల్లో కీలకంగా ఉన్నారు. అంతే కాదు వైసీపీలో ఆయన చురుకైన పాత్ర వహించారు. వైసీపీ స్థాపకుడు వైఎస్ జగన్ అయితే ఆయన తరువాత విజయసాయిరెడ్డే అని ఒక దశలో అనిపించుకున్నారు. పార్టీలో రెండు సార్లు రాజ్యసభ మెంబర్ అయ్యారు, ఈ ఘనత మరో నేతకు దక్కలేదు, అంతే కాదు వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్నారు వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా ఆయన కీలకంగా ఢిల్లీలో వ్యవహరించేవారు. అయితే విజయసాయిరెడ్డి ప్రాభవం మెల్లగా తగ్గుతూ వచ్చింది. అది కాస్తా 2024 ఎన్నికల తరువాత పూర్తిగా మారింది. 2025 జనవరి 25న విజయసాయిరెడ్డి వైసీపీకి రాజకీయాలకు గుడ్ బై కొట్టేదాకా ఈ పరిణామాలు దారితీశాయి. అయితే తాజాగా విజయసాయిరెడ్డి శ్రీకాకుళం పర్యటనలో వైసీపీ అధినాయకత్వం మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. కోటరీ వల్లనే వైసీపీ అధినేతతో తనకు దూరం పెరిగింది అన్నట్లుగా ఆయన పరోక్షంగా చెప్పారు. కోటరీ మాటలు వినవద్దు అని ఆయన జగన్ కి సూచించారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి మీద వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు ఒక వీడియో బైట్ రిలీజ్ చేస్తూ సంచలన వ్యాఖ్యలే చేశారు విజయసాయిరెడ్డి వంటి వారు పార్టీని వీడిపోతారని కలలో కూడా అనుకోలేదని అన్నారు. వైసీపీ ఘోర ఓటమి ఒక ఎత్తు అయితే పార్టీలో ఉన్న నేతలు బయటకు వెళ్ళడం వేరే పార్టీలలో చేరడం వైసీపీని వీక్ చేయాలని చూడడం మరో ఎత్తు అని ఆయన వ్యాఖ్యానించారు. విజయసాయిరెడ్డి హఠాత్తుగా పార్టీఎకి దూరం అయ్యారని ఆయన వేరే పార్టీలో చేరలేదు కానీ ఆయన మాత్రం వైసీపీకి దూరం అయిపోయారు అన్నారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి గురించి హాట్ కామెంట్స్ అంబటి రాంబాబు చేశారు. విజయసాయిరెడ్డి వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అని, ఆయన ఒక చార్టర్ అకౌంటెంట్ అని, ఆ విధంగా జగన్ కి కూడా ఆయన సన్నిహితుడు కావడంతో పార్టీలో పెద్ద పీట వేశారు అని గుర్తు చేశారు. వైసీపీ విజయసాయిరెడ్డికి ఏ రకమైన అన్యాయం చేయలేదని పైగా ఎన్నో పదవులు ఇచ్చిందని అంబటి రాంబాబు గుర్తు చేశారు నిజానికి చూస్తే విజయ్ సాయిరెడ్డి రాజకీయ నాయకుడే కాదని అంబటి రాంబాబు హాట్ కామెంట్స్ చేశారు. ఆయనను జగన్ రాజకీయంగా కీలకంగా చేశారు అని తన తరువాత ఆయనే అన్న భావన కూడా కల్పించారు అని అంబటి అన్నారు. : ఇక విజయసాయిరెడ్డి తాజాగా శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడుతూ అవసరం అనుకుంటే కొత్త పార్టీ తాను పెడతాను అని ప్రకటించారు మరి దానికి కౌంటర్ అన్నట్లుగానే అంబటి రాంబాబు వ్యాఖ్యలు ఉన్నాయని అంటున్నారు

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

**సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.**
**ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.**
**పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు....**
**అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్..**







**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ఆదివారం పదవీ విరమణ చేయు ఐదుగురు పోలీస్ అధికారులకు శనివారం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం లో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.పదవీవిరమణ పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.ఎన్.ఎస్.రంగనాదుడు సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ి.టి.సి.కె.కోటేశ్వరరావు, అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, సి.సి.ఆర్.బి.ఎస్.శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుల్, సి.ఎస్.బి. ఎల్.బి.ఏసుపాదం, హెడ్ కానిస్టేబుల్, విస్సన్నపేటతాడిబోయిన శంకర్, హెూం గార్డు, పోలీస్ గెస్ట్ హౌస్.ఈ సంధర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ... పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు తెలియజేశారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఇప్పటి నుండి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది కనుక అధ్యాత్మిక పరంగా వెళ్లడమో లేధా ఏదో ఒక వ్యాపకం చూసుకోవాలి అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు. అనంతరం వారిని అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ. పి. ఎస్ తో పాటు, ఏ.ఓ.శ్రీమతి సునీత , ఆర్.ఐ.లు శ్రీ శ్రీనివాసరావు , సురేష్ రెడ్డి , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వి ఎమ్ సి నుండి మెగా డి ఎస్ సీ అర్హత వరకూ.......
## సిబ్బందికి రిలీవ్ ఉత్తర్వులు జారీ చేసిన వి ఎమ్ సి కమిషనర్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తూ మెగా డి ఎస్ సి లో అర్హత సాధించి స్కూల్ అసిస్టెంట్లు ఉద్యోగం లో చేరిన 31 మంది సచివాలయ కార్యదర్శ లను అక్టోబర్ 3 వ తేదీ విధులనుండి రిలీవ్ చేసిన విధంగా ఉత్తర్వులు జారీ చేసేందుకు అంగీకరించిన మునిసిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ ఎం కి ఏపీ ఎన్ జి జి అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి .సత్యనారాయణ రెడ్డి పి.రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్లు గా పనిచేస్తున్న సచివాలయం కార్యదర్శుల ను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుండి రిలీవ్ చేసే విషయంలో వచ్చిన ఇబ్బందిని గౌరవనీయులు మున్సిపల్ కమిషనర్ కి దృష్టికి తీసుకు వచ్చామని తెలిపారు.సచివాలయం ఉద్యోగులు స్కూల్ అసిస్టెంట్స్ గా ఎంపికై అక్టోబర్ 3 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు శిక్షణ పొందారని అనంతరం ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. అని కనుక శిక్షణ పొందిన రోజునుండి కార్పొరేషను విధుల నుండి రిలీవ్ చేసిన విధం గా ఉత్తర్వులు యివ్వాలని కోరామని తెలిపారు. తద్వార ఉద్యోగుల జీత భత్యాలు చెల్లింపులో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు లేకుండా ఉంటాయని కమీషనర్ వారి దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే అన్ని విషయాలనుపరిశీలించి వెటనే వారికి విషయంలో సంబంధిత శాఖ అధికారులకు సూచనలు చేసి వారిని వెటనే విధులనుండి రిలీవ్ చేయవలసిన ఆదేశాలు జారీ జేయాలని ఆదేశించిన కమీషనర్ ద్యాన్ చంద్ కి ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్రమంలో ఎన్ జి జి ఒ విజయవాడ నగర అధ్యక్షులు సీహెచ్ వి ఆర్ ప్రసాద్, కార్యదర్శి ఏస్కె నజీరుద్దీన్, కోశాధికారి డి ఎస్ ఎన్ శ్రీనివాసరావు, మహిళా విభాగం నుండి శ్రీమతి శ్రీదేవి తదితరులు హాజరైయ్యారు .

## కలిమిశ్రీ సేవలు గుర్తించిన మంగళగిరి సాహితీ కళావేదిక

**కలిమిశ్రీ కి కుటుంబానికి ఘన సత్కారం**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ కార్టూనిస్టు, మల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు, మిత్రుడు కమిలిశ్రీ(కలిమికొండ సాంబశివరావు)కి మంగళగిరిలో మంగళగిరి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. కలిమిశ్రీ సాహితీ సేవలను మంగళగిరి సాహితీ కళావేదిక గుర్తించి పాతమంగళగిరిలోని కామ్రేడ్ పొట్లాబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో సన్మానించడం సముచితం. చాలా సంతోషం కలిగించింది. కలిమిశ్రీ ఇల్లు ఓ సాహిత్య కుటీర పరిశ్రమ. అతను, అతని భార్య, కుమారుడు... అందరూ తెలుగు సాహితీవేత్తల సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి నిరంతరం కృషి చేస్తుంటారని పలువురు కొనియాడారు. కవితలు, కథలకు సంబంధించి వందల పుస్తకాలకు, పలు మాస పత్రికలకు ఆయన అద్వితీయంగా రూపకల్పన చేశారు. అతని ఇల్లు ఓ కుటీర పరిశ్రమ అని ఎందుకన్నానంటే, ఓ కవి లేక రచయి కవితలు, కథలు రాసిన పేపర్లు ఆయనకు ఇస్తే చాలు. పుస్తకావిష్కరణలు జరిపించేస్తారు. డీటీపీ, ప్రూఫ్ రీడింగ్ దగ్గర నుంచి కవర్ పేజీ డిజైన్, పుస్తకం డిజైన్, ఫొటోల కూర్పు, ముందు మాటలు, ముద్రణ ... ఆ తర్వాత ఆ పుస్తకం ఆవిష్కరణల వరకు ఆయన, ఆయన కుటుంబ సభ్యులే చూసుకుంటారు. ఈ రకమైన సాహితీ సేవ మాసపత్రికల నిర్వాహకులకు, కవులు, రచయితలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. తన కవితలు, కథల కాగితాలు ఇచ్చిన కవులు, రచయితలు, తర్వాత తమ పుస్తకాలను చూసి ఎంత మురిసిపోతారో, ఎంత ఆనందిస్తారో వారి మొఖాలను చూస్తే అర్థమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పుస్తకం ఎలా ఉండాలో ఆయనకు చెప్పవలసిన అవసరంలేదు. చెప్పినా, అంతకు మించి ఆకర్షణీయంగా ఆయన పుస్తకాన్ని తీర్చిదిద్దుతారు. కలిమిశ్రీకి సాహిత్యంతోపాటు సామాజిక అంశాలు, పుస్తక రూపకల్పనపై అవగాహన ఎక్కువ. కలిమిశ్రీకి సాహిత్యంపై ఉన్న ప్రేమతోనే ఇదంతా సాధ్యమవుతోంది. చూసేవారికి ఇదంతా ఓ వ్యాపారంలా అనిపిస్తుంది. వాస్తవానికి ఇది వ్యాపారమే. అయితే, కలిమిశ్రీ సాహితీ ప్రియుడుగా, శ్రామికుడిగా ఉన్నత శిఖరాలకు చేరారు. తెలుగు సాహితీ ప్రపంచం గుర్తించుకోతగిన గొప్ప సాహితీ సేవకుడు కలిమిశ్రీ. వందల పుస్తకాలను అన్ని హంగులతో ముద్రించి, ఆవిష్కరణలు చేయించిన కలిమిశ్రీ వ్యాపారవేత్తగా మాత్రం ఎదగలేకపోయాడని కొందరు ఆవేదన వ్యక్తంచేశారు. చేసిన పనికే ఆయనకు డబ్బులు అడగడం తెలియదు. ఇక వ్యాపారవేత్తగా ఏమి ఎదుగుతారు?. 'కలిమి' లేని కలిమిశ్రీ అని మంగళగిరి బుద్ధ విహారం అధ్యక్షుడు కృష్ణార్జున రావు రాశారు. సాహితీ వేత్తగా, సాహితీ సేవకుడిగా, సాహితీ పారిశ్రామికవేత్తగా ఆయన ఎంత ఉన్నతుడిగా ఎదిగినా, ఆర్థిక వ్యవహారాలలో కలిమిశ్రీ చాలా పూర్. అందుకు ఓ ఉదాహరణ చెబుతాను. "కలిమిశ్రీకి చేసిన పనికి డబ్బు అడగడం తెలియదు" అని దివంగత రిటైర్డ్ డీఎస్పీ బొప్పన విజయకుమార్ ఒకసారి చెప్పారు. విజయకుమార్ 'రేపటి కోసం' మాసపత్రిక నిర్వహణా వ్యవహారాలన్నీ కలిమిశ్రీ చాలా కాలం చూశారు. విజయకుమార్ చెప్పిన విషయం నాకు కూడా స్వానుభవం అయిందని ఇంకొందరు అన్నారు. అలాంటి కలిమిశ్రీ వ్యాపారవేత్తగా ఏమి ఎదుగుతారు! ఆయన తన వృత్తిలో ఎంత దిట్టో, జీవన శైలిలో అంత సింపుల్గా ఉంటారు. ఆయన మాటతీరు, నవడి కూడా అంతే ఉంటుంది. తక్కువ మాట్లాడతారు ఎక్కువ పని చేస్తారు. ఆయన దృష్టిలో పని అంటే, అందరి సాహిత్యానికి మెరుగులు దిద్దడమే!. తెలుగు సాహిత్యానికి వివిధ రూపాలలో ఇంతటి సేవచేసినవారు, చేస్తున్నవారు కలిమిశ్రీ ఒక్కరేనని పలువురు అభిప్రాయం. విజయానికి శ్రమించడం ఒక్కటే మార్గం అన్నది కలిమిశ్రీకి అక్షరాల వర్తిస్తుంది. ఈ నెల 22, 23 తేదీలలో విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో విజయవంతంగా నిర్వహించి "జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు" నిర్వహణా బాధ్యతలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశా కలిమిశ్రీకి అప్పగించడం చాలా గొప్ప విషయంగా కొందరు భావిస్తున్నారు. అయితే, ఆ ఉత్సవాల నిర్వహణకు అత్యంత సమర్థుడు, అర్హుడు కలిమిశ్రీ అన్నది అందరి భావన. ప్రపంచంలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, ప్రభుత్వం కూడా కలిమిశ్రీ సాహితీ సేవలను గుర్తించవలసి ఉంది. కలిమిశ్రీ సాహిత్యం కోసం చేస్తున్న కృషిని మంగళగిరి సాహితీ కళావేదిక వారు గుర్తించి, ఆయనను సముచిత రీతిన గౌవించినందుకు వారికి కలిమిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

## కాపునాడు స్వర్ణోత్సవ సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయండి

**స్వర్ణోత్సవ సభలో కాపు సామాజిక సమస్యల పరిష్కారం కోసం విజయవాడ కాపు డిక్లరేషన్ ప్రకటన**
**కాపు సామాజిక వర్గానికి ఆకుల శ్రీనివాస్ పిలుపు**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** కాపునాడు స్వర్ణోత్సవ సభకు కాపు సామాజిక వర్గీయులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కాపు సామాజిక వర్గీయులకు కాపునాడు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం గాంధీ నగర్ లోని కాపునాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ గాంధీనగర్ లోని జింఖానా క్లబ్ లో జరుగునున్న కాపునాడు స్వర్ణోత్సవ సభలో పలువురు కాపు సామాజిక వర్గ నాయకులు, వివిధ రంగాలకు చెందిన కాపు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా,కాపునాడు ఉద్యమ నిర్మాత స్వర్గీయ మిరియాల వెంకట్రావు తదితర నాయకుల స్ఫూర్తితో మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కాపునాడు స్వర్ణోత్సవ సభలో కాపు సామాజిక వర్గ అభ్యున్నతి కోసం విజయవాడ కాపు డిక్లరేషన్ కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. కాపు కులస్తులకు కూడా బీసీల తరహాలో రిజర్వేషన్లు కల్పించడం, కాపులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం వంటి డిమాండ్ల సాధనకై కాపునాడు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు రత్నం రమేష్, విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపునాడు స్వర్ణోత్సవ సభలో కాపు నాయకులు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారాన్ని నిర్ణయించే శక్తి కాపు జాతికి ఉందని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చిందని, అయితే గత జగన్ ప్రభుత్వం కాపు కార్పొరేషన్కు నిధులేమీ ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్ ల ఆధ్వర్యంలో కాపులకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఆకుల తిరుమలరావు,విజయవాడ అర్బన్ కాపునాడు అధ్యక్షులు పరుచూరి కరుణాకర్, రాయలసేన పోరుమామిళ్ల ఈశ్వర్, కాపునాడు సీనియర్ నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, అల్లం పూర్ణచంద్రరావు, లొడ్డింగి నరసింహులు, బై పూడి నాగేశ్వరరావు, కేతినీడి భాస్కరరావు, మహిళా కాపునాడు అధ్యక్షురాలు నరహరిశెట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**రాష్ట్ర ప్రభుత్వా అహలే సున్నత్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లిలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలు డిసెంబర్ 29, 30,31 తేదీలలో జరగనున్నాయి.ఈ ఉరుసు మహోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా లక్షలాది భక్తులు హాజరవుతారని, వారందరికీ కావాల్సిన మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అహలె సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ రజా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గా ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉందని, కనీసం నడిచే వీలు లేకుండా బురద బురదగా ఉందని అన్నారు. దర్గా ప్రాంగణమంతా పిచ్చి మొక్కలతో నిండి పోయిందని, పారిశుద్ధ్యం సైతం అధ్వాన్నంగా ఉందన్నారు. వృద్ధులు, పిల్లలు, మహిళలకు నడిచే మార్గాన్ని విటిపిఎస్ అధికారులు గుంటలుగా తవ్వారని వెంటనే కాలినడక మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షలాది జనాభా వస్తున్నందున వలన పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని కోరారు.ఎన్ టి టి పి ఎస్ విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి మా మసీదులు, స్మశానాలు, దర్గా భూములు అన్ని కావాలి.. కాని ఏర్పాట్లు కల్పించకపోవడం దారుణం అన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి ఉరుసు మహోత్సవానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## నేడు జరిగే కాపునాడు స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

**కాపు నాయకులు వడ్లాని మాధవరావు పిలుపు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనెల 30వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరగనున్న కాపునాడు స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని కాపు సామాజిక వర్గీయులకు కాపు సామాజిక వర్గ నాయకులు వడ్లాని మాధవరావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు ఆశయాల సాధనకై, కాపునాడు నిర్మాత, కులబ్రహ్మ స్వర్గీయ మిరియాల వెంకట్రావు ఆశీస్సులతో జరగనున్న ఈ మహాసభను విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత కాపు సామాజిక వర్గాల పై ఉందన్నారు. ప్రజల హృదయాల్లో చిరంజీవిగా చెక్కుచెదరని స్థానం పొందిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరును కృష్ణా జిల్లాకు పెట్టేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాధవరావు కోరారు. కాపు సామాజిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కాపు సామాజిక వర్గం ఐక్యంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని మాధవరావు పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్





**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శనివారం ఉదయం రాంగోపాల్ సినిమాస్, గుణదల లో ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి ఫైర్ సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## శాఖలన్ని సమన్వయంతో పని చెయ్యాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శాఖలన్ని సమన్వయంతో పని చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్, రాణి గారి తోట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అందుకు అనుగుణంగా శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలని, ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ఇంజనీరింగ్ సిబ్బంది అభివృద్ధి పనులు చేస్తున్న, హార్టికల్చర్ సిబ్బంది డివైడర్లలో గ్రీనరీ పనులు చేస్తున్న, ప్రజారోగ్య సిబ్బంది తో సమన్వయం చేసుకుంటూ, నగర పరిశుభ్రతలో ఎటువంటి లోపం లేకుండా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి రాణి గారి తోట వద్ద గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నా క్యాంటీన్ లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆహారంలో నాణ్యత, సమయపాలన, పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరిగేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.

## మల్లయ్య స్వీట్స్ అధినేత గౌర వెంకటేశ్వరరావు కు పుత్రవియోగం.



**మచిలీపట్నం నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మల్లయ్య స్వీట్స్ అధినేత కుమారుడు జోసెఫ్ పవన్ అనారోగ్య సమస్యతో శుక్రవారం మృతి చెందారు. శనివారం ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించినా నగరంలోని పలువురు ప్రజా ప్రతినిధులు ,నగరపుర ప్రముఖులు, వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. జోసెఫ్ పవన్ అంత్యక్రియలను నివాస గృహం నుండి హిందూ స్మశాన వాటిక వరకు ఘనంగా నిర్వహించారు. హిందూ సాంప్రదాయం ప్రకారం భౌతిక కాయాన్ని ఖననం చేశారు. ఈ అంతిమయాత్రలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మల్లయ్య స్వీట్స్ సిబ్బంది వేలాది మంది అంతిమయాత్రలో పాల్గొని కడసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.

# రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు

**కె.ఎస్. లక్ష్మణరావు, శాసనమండలి మాజీ సభ్యులు**




**గుంటూరు టౌన్ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఫెడరిలిజాన్ని కాపాడటడంటే రాష్ట్రాలకు ఉన్న హక్కులను కాపాడటమేనని, ఫెడరిలిజం కొనసాగినంత కాలమే దేశం సురక్షంగా ఉంటుందని, రాజ్యాంగ మౌళిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని శాసనమండలి మాజీ సభ్యులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఈనెల 28వ తేదీ గుంటూరు బ్రాడీపేటలోని బాలానంద కేంద్రం హాలులో రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో గవర్నర్ పాత్ర – భారత రాజ్యాంగం – సుప్రీంకోర్టు తీర్పు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు అధ్యక్షత వహించారు. కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ పార్లమెంటరీ విధానంలో ప్రధానమంత్రి నాయకత్వాన ఉండే మంత్రి మండలికి మాత్రమే అధికారాలు కలిగి ఉంటాయని, రాష్ట్రపతి, గవర్నర్లు నామ మాత్రపు అధికారాలు కలిగి ఉంటారని తెలిపారు. 35 ఏళ్లు నిండిన భారతీయ పౌరులను గవర్నర్ గా నియమించవచ్చని 155 వ నిబంధనలో పొందుపరిచారని, కేంద్రంలో అధికారంలో గల పార్టీలు తమ ఏజెంట్లుగా గవర్నర్లను నియమిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయన్నారు. 1967 తర్వాత దేశ రాజకీయాల్లో సంభవించిన మార్పులను గమనిస్తే పలు రాష్ట్రాల్లో మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, కేంద్రంలో అధికారం చేపట్టిన పార్టీ ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టేందుకు ఎంచుకుంటున్న సాధనం గవర్నర్లని విమర్శించారు. హైకోర్టు న్యాయవాది డాక్టర్ ఎం.వి. రాజారాం ప్రసంగిస్తూ ఆర్టికల్ 201 రాష్ట్రపతి, గవర్నర్లకు గల విచక్షణాధికారాలను తెలియజేస్తుందని, ప్రభుత్వాలు ప్రతిపాదించిన బిల్లులను నిలుపు చేయడం లేదా తిరిగి వెనక్కి పంపడం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజల అవసరార్థం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రతిపాదించిన బిల్లులను గవర్నర్లు నిలుపుదల చేస్తున్న లేదా తిప్పి పంపుతున్న సంఘటనలను గమనిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే బలమైన రాజ్యాంగం మనదేనని, రాజ్యాంగం యొక్క ప్రాథమిక నిర్మాణానికి, మూలాలకు భంగం వాటిల్లుతున్నప్పుడు సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటుందని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకై సమస్యలు లేవనెత్తడంలో దక్షిణాది రాష్ట్రాల్లో కేరళ ముందంజలో ఉన్న సంగతిని గుర్తు చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మంచి పాలకుల చేతిలోనే రాజ్యాంగం చక్కగా అమలవుతుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు. నేడు దేశంలో 21 రాష్ట్రాల్లో రాజకీయ నేతలే గవర్నర్లగా కొనసాగుతున్నారని, గవర్నర్ అనే వ్యక్తి అధికార పార్టీ యొక్క లక్ష్యాలను, ఆశయాలను నెరవేర్చేలా ఉండకూడదన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ బద్ధంగా సరైనది కావచ్చు గాని, కాల పరిమితి లేదు కాబట్టి తమకు భిన్నంగా ఉండే అంశాలను ఆమోదించకుండా అట్టి పెట్టుకునే అవకాశం గవర్నర్లకు లేకపోలేదని, ఈ తీర్పుపై మరలా పునఃపరిశీలన జరగాలని కోరారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధనుల హరి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతోనే ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు ప్రసంగిస్తూ రాజ్యాంగంలోని లోటుపాట్లను చర్చించి సరి చేసుకునే దిశగా రాజ్యాంగ చర్చా వేదిక చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి. సేవకుమార్, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, ఆవాజ్ నేత చిస్టీ, ఎల్.ఎస్ భారవి, వల్లూరి సదాశివరావు, ప్రొఫెసర్ వేణుగోపాల్, టి.వి. సాయిరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సుజనా మిత్రా సేవలు అభినందనీయం

**సుజనా మిత్రాలకు స్మార్ట్ ఫోన్ లు అందచేత కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్..**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రతిష్టాత్మంగా , తీసుకొని అమలు చేస్తున్న సుజనా మిత్రా కోఆర్డినేటర్ల సేవలు అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో "సుజనా మిత్రాల" సేవలు మరింత సులభతరం చేయడానికి "సుజనా ఫౌండేషన్" ద్వారా పశ్చిమ లోని 22 డివిజన్ల సుజనా మిత్రాలకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందజేశారు.. శనివారం భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ జోనల్ ఇన్చార్జ్ లు బొడ్డు నాగలక్ష్మి , అబ్దుల్ ఖాదర్, పోతిన బేసు కంఠేశ్వరుడు, సరిపల్లి రాధ కృష్ణ,పాల్గొని సుజనా మిత్రాలకు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న సుజనా మిత్రా కోఆర్డినేటర్ల వ్యవస్థ ప్రజల మన్ననలను పొందిందన్నారు.
మిత్ర కో ఆర్డినేటర్లు ఆయా డివిజన్లలో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా బాధ్యతాయుతంగా పనిచేయడం అభినందనీయ మన్నారు . సామాజిక సేవలో భాగస్వాములై నిరంతరం తమ డివిజన్లలో ఉన్న ప్రజా సమస్యలను పట్టించుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. సుజనా మిత్రాలు మరింత విస్తృతంగా పనిచేస్తూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అడ్డూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## కైకలూరులో ఆక్వా సాంకేతిక సదస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.

***పాల్గొన్న ఎమ్మెల్సీ జయ మంగళ,హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు,***






**కైకలూరు, నవంబర్ 29 (వార్తా ప్రభ)** కైకలూరు మండలం సి.ఎన్.ఆర్ గార్డెన్స్‌లో ఈరోజు నిర్వహించిన 26వ అక్వా ఎక్స్‌పో ఎగ్జిబిషన్ మరియు సాంకేతిక సదస్సును ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన డా. కామినేని శ్రీనివాస్ గారు రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి వివిధ స్టాల్స్‌ను సందర్శించారు.అక్వా రంగంలో ఆధునిక సాంకేతికత, వినూత్న పద్ధతులు, రైతులకు లాభదాయకమైన మార్గదర్శకాలు అందించే ఈ ఎక్స్‌పో ఎంతో ప్రయోజనకరమని ఆయన తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, రాష్ట్ర వడ్డీ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, దెందులూరు జనసేన ఇంచార్జి ఘంటసాల వెంకటలక్ష్మి, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, అక్వా సంఘం నాయకులు, ఎన్ డి ఏ నాయకులు మరియు అనేక మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అక్వా రంగానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసే ఈ ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన లభించింది.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సంఘం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి హెచ్చరిక**

**చేజర్ల నవంబర్ 29 (వార్తాప్రభ)** ద్విత్వ తుఫాను ప్రభావం కారణంగా గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సంఘం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి తెలిపారు. పెన్నా పరివాహక గ్రామాల ప్రజలు లోతట్టు వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాబోయే మూడు రోజులు తీవ్రమైన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు వాగులు నదుల వద్దకు వెళ్లకూడదని తెలిపారు.అత్యవసర మైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దు అని సహాయక చర్యల కోసం పోలీసులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.వర్షాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## కుటుంబమే మహిళా సాధికారితా కేంద్రం

**జీఎస్టీ స్పెషల్ కమీషనర్ నూతలపాటి సౌమ్య**






**విజయవాడ పశ్చిమ నవంబరు 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళా సాధికారత సాధించడానికి కుటుంబమే కేంద్రంగా ఉంటుందని, అక్కడి నుంచే మహిళా వికాసానికి అండదండలు పూర్తిస్థాయిలో లభించాల్సిన అవసరం ఉందని కస్టమ్స్ అండ్ జీఎస్టీ స్పెషల్ కమీషనర్ నూతలపాటి సౌమ్య అన్నారు. కెబిఎన్ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యాన శనివారం 'ఎక్స్ ప్లోరింగ్ జండర్ ఐడెంటిటీ అండ్ సోషల్ ఛేంజ్ త్రూ ఉమెన్ స్టడీస్' అనే అంశం మీద నేషనల్ కాన్ఫరెన్స్ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సౌమ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రవేశిస్తున్నప్పటికీ సమాజంలో నేటికీ స్త్రీ, పురుష భేదం ఉంటోందన్నారు. కుటుంబం, తద్వారా సమాజాభివృద్ధిలో స్త్రీ పురుషుల పాత్ర సమానమే అనీ, వారిద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటూ జండర్ ఈక్విలిబ్రియమ్ సాధించాలన్నారు. దేశవ్యాప్తంగా అనేక పథకాలు, విధానాలు, చట్టాలు మహిళల కోసం అమలు చేస్తున్నప్పటికీ మహిళల పట్ల అవాంఛనీయ సంఘటనలు విచారకరమన్నారు. కృష్ణా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.ఉష మాట్లాడుతూ బాల్యదశ నుంచి తగిన ప్రాధాన్యత ఇస్తూ, కుటుంబంలో కుమారుడితో సమానంగా కుమార్తెను చూసినప్పుడు మాత్రమే మహిళ సాధికారత కలిగిన శక్తిగా ఎదగటం సాధ్యమవుతుందన్నారు. ఉద్యోగం చేస్తున్నప్పటికీ మహిళలు ఆర్థికంగా పురుషుడి మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఇప్పటికీ అనేక కుటుంబాల్లో ఉండటం విచారకరమన్నారు. అన్ని రంగాల్లో మహిళల పట్ల సమానత్వం, సమన్యాయం అమలు జరగాలని ఆకాంక్షించారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం ఉమెన్ స్టడీస్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఆశిత మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు కూడా మహిళల్ని కుటుంబ విషయాలకు అంకితం చేస్తున్నాయని, దీనివల్ల మహిళ కుటుంబానికే పరిమితం అనే భావన చిన్నతనం నుంచి మనసుల్లో నాటుకుంటోందన్నారు. ఉద్యోగం చేసినప్పటికీ కుటుంబ బాధ్యతల నుంచి మహిళలకు వెసులుబాటు ఉండకపోవటం, ఇంటా బయటా మహిళకు ఆసరా అందకపోవటం మహిళా ప్రగతికి ప్రతిబంధకంగా ఉంటోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, బిఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.కనకదుర్గ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ షమీమ్, హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు సభలో పాల్గొన్నారు. ఉమెన్ సెల్ కన్వీనర్ గౌతమీదేవి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సుల్లో వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన 80 మంది వివిధ కోణాల్లో మహిళా సాధికారత అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ పత్రాల సంకలనాన్ని నూతలపాటి సౌమ్య ఆవిష్కరించారు.

## ప్రజా దర్బార్- ప్రజా సమస్యల పరిష్కార వేదిక.



**మచిలీపట్నం నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని, మచిలీపట్నం నియోజకవర్గంలో సామాన్య ప్రజల వైద్య ఖర్చులకోసం పెద్ద ఎత్తున సీఎం ఆర్ ఎఫ్ కింద 5 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మంత్రివర్యులు మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ వద్దగల తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్- ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం 26 మంది పేద ప్రజలకు 15.63 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో కవర్ కానటువంటి వైద్య ఖర్చులకు సంబంధించి పెద్ద ఎత్తున సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి( సీఎంఆర్ఎఫ్) ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 455 మంది లబ్ధిదారులకు 5 కోట్ల రూపాయల మేరకు ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈ ఒక్కరోజే 26 మందికి లబ్ధిదారులకు 15.63 లక్షల రూపాయలు సీఎంఆర్ చెక్కులను బ్యాంకు చెక్కులను అందజేశామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు అనిత, సమత కీర్తి, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు సోడిశెట్టి బాలాజీ, వెంకటస్వామి, ఇలియాస్ భాష, సుబ్రహ్మణ్యం, తదితర అనధికారులు పాల్గొన్నారు.

## రసా బాసగా మారిన కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం...

***బీసీ మహిళా ఉప్పాల హారిక ని అవమానించేల మాట్లాడిన జడ్పీ సీఈఓ పై ఆగ్రహం.***
***సీఈవో ను సస్పెండ్ చేయాలి అంటూ కృష్ణాజిల్లా జడ్పిటిసిలు ఎంపీపీలు పోడియం వద్ద నిరసన.***





**మచిలీపట్నం నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణాజిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో శనివారం చైర్మన్ ఉప్పల హారిక అధ్యక్షతన నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ పాలకవర్గం ఆమోదం లేకుండా సుమారు 424 వర్కులు 24 కోట్ల రూపాయల పనులను కన్నమనాయుడు జడ్పీ సీఈవో రద్దుపరిచి ఆ విషయం జిల్లా పరిషత్ జడ్పీటీసీలకు చైర్మన్ కు తెలియపరచకుండా నిర్ణయం తీసుకున్నారని తీవ్రమైన పదజాలంతో సీఈఓ కన్నమ్మ నాయుడును జడ్పీటీసీలో విమర్శించారు. సీఈఓ ఒంటెద్దు పోకడలను చైర్మన్ ఉప్పల హారిక ఖండించారు. సీఈఓ నిర్ణయాలతో జిల్లా పరిషత్ చైర్మన్ జడ్పిటిసి సభ్యుల ఆగ్రహాన్ని చవిచూశారు.జనవరి 26 రాజ్యాంగ దినోత్సవం రోజున జడ్పీ చైర్పర్సన్ పదవి అంటే ఒక కాపల కుక్కని సీఈఓ అన్నారని చైర్మన్ జడ్పిటిసి సభ్యులు ఆరోపించారు. చైర్మన్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జడ్పిటిసి సభ్యులు ఎంపీపీలు పోడియం దగ్గర బైఠాయించారు. దాదాపు నాలుగు గంటలు సభ నిర్వహించకుండా అడ్డుకున్నారు. జడ్పీ సీఈవో కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జడ్పీ చైర్మన్ జెడ్పిటిసి ఎంపీపీ సభ్యులు తీవ్రమైన ఆగ్రహ వేషాలు వ్యక్తం చేశారు. పరుష పదజాలం వాడిన సీఈఓ కే కన్నామ నాయుడు ని సస్పెండ్ చేయాలని జడ్పీటీసీలు ఎంపీపీలో డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ సభ్యులు ప్రతిపాదించిన వర్కులు కనీసం జడ్పీటీసీ సభ్యులకు చైర్పర్సన్ కి తెలియపరచకుండా రద్దు పరిచే విధంగా నిర్ణయాన్ని తీసుకున్న జడ్పీ సీఈఓ పై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక కలెక్టర్ ని కోరారు.సీఈఓ కన్నమ నాయుడు నవంబర్ 24 వ తేదీన పంచాయతీరాజ్ ఇంజనీర్ సెక్షన్ పనులను నిలుపుదల చేయాలని ఇచ్చిన ఉత్తర్వులను బేషర తుగా వెనక్కి తీసుకోవాలని ఉప్పల హారిక అన్నారు. జిల్లా పరిషత్ సీఈవో చైర్మన్ ను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు జడ్పిటిసిల ఎంపీపీల కు తలనొప్పిగా మారిందన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులను గౌరవించడం లేదని సీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఈవో తప్పులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమర్థిస్తున్నారని ఉప్పల హారిక ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక జడ్పిటిసి ఎంపీపీ లకు జరిగిన అవమానాన్ని సభ్యులందరూ తీర్మానించి కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, నూజివీడు సబ్ కలెక్టర్, ఎన్టీఆర్ జాయింట్ కలెక్టర్ , జిల్లా పరిషత్ సీఈవో, ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: బైరెడ్డి, దారపనేని



**కనిగిరి నవంబర్ 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని అను మునిగిరి ప్రాంతంలో కాశీనాయన అన్నదాన సేవా సత్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణ కోసం 200 మొక్కలు నాటే కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాలుష్యం వల్ల ప్రమాదం పొంచి ఉందని ప్రతి ఒక్కరూ పర్యావరణానికి సహకరించి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కాలుష్య ప్రమాదం వల్ల ఎటువంటి విపత్తులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా పచ్చదనాన్ని ప్రతి ఇంటి ముందు విరసిల్లే విధంగా చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ వాస్తవ్యులు సీనియర్ టిడిపి నాయకులు దారపనేని నరసింహనాయుడు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయటమే లక్ష్యం

**కార్యకర్తల మనోభావాల అనుగుణంగా జిల్లా కమిటీల నియామకం**
**కొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు నీరజ్ డాంగి**







**ఇబ్రహీంపట్నం, నవంబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు రాజ్యసభ సభ్యులు నీరజ్ డాగి. సంస్థాగన్ శ్రీసిజన్ అభియాన్ (సంస్థాగత నిర్మాణ కార్యక్రమం) లో భాగంగా ఏఐసీసీ నిర్మించిన ఎన్టీఆర్ జిల్లా పరిశీలకులు రాజస్థాన్ కు చెందిన రాజ్యసభ సభ్యులు నీరజ్ డాంగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయటం లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కమిటీని నియమించడం కొరకు కార్యకర్తలతో క్షేత్రస్థాయితో మాట్లాడినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త వ్యక్తిగత అభిప్రాయం సేకరించి కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా జిల్లా అధ్యక్షులను ఎన్నుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, యువ నేత రాహుల్ గాంధీ మెరుగైన ఆలోచనలో భాగంగా సామాన్య ప్రజలను సైతం రాజకీయాల్లో భాగస్వాములు చేయదల్చామని తెలిపారు. కేవలం జిల్లా స్థాయిలోనే కాకుండా మండల బూత్ స్థాయి కమిటీలకు కూడా ఈ ప్రక్రియను తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న లోటుపాట్లను అధిగమించి పార్టీని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. తప్పకుండా ఈ విధానం ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ మార్పు వస్తుందని, ప్రజలు కాంగ్రెస్ భావాలు అర్థం చేసుకొని మళ్లీ కాంగ్రెస్ బలపేతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోర్ర కిరణ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకానికి ఏఐసిసి నుండి పరిశీలకు వచ్చారని, అందులో భాగంగా శనివారం మైలవరం నియోజకవర్గానికి వచ్చారని వారికి కార్యకర్తలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి వినయ్ కుమార్, కంట అంజిబాబు, జేష్ట సతీష్ బాబు,విజయవాడ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ వల్లూరి భార్గవ్ పిసిసి పరిశీలకులు మైలవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య విద్య పై ప్రజా ఉద్యమం. కైకలూరులో వైసీపీ సంతకాలు సేకరణ.



**కైకలూరు, నవంబర్ 29 (వార్తా ప్రభ)** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం %–% రచ్చబండ" కార్యక్రమం కైకలూరు మండలంలో విస్తృతంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సూచనల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము) ఆధ్వర్యంలో కైకలూరు గ్రామం 7, 8 వార్డుల్లో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ప్రజల్లో ప్రభుత్వ వైద్య విద్యను రక్షించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, భారీ స్థాయిలో సంతకాల సేకరణ చేపట్టారు. కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు తీవ్ర నష్టం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం ఆంజనేయులు (అంజి), రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండి. గాలిబ్ బాబు, జిల్లా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ విభాగ కార్యదర్శి తోట మహేష్, జిల్లా ఆర్టీఐ విభాగ కార్యదర్శి బుర్ల కిరణ్, మడక శీను, మండల పార్టీ ట్రెజరర్ కరేటి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెంట అనిల్ కుమార్, మండల యువజన విభాగ అధ్యక్షులు ఫిర్దోస్ ఖాన్, తోట మాధవ, ఈతకోట శీను, సుంకర శివ, బోను ప్రకాష్, అబ్దుల్ అలీమ్, గుమ్మ పండు (డాన్సర్ పండు), గుమ్మ వెంకన్న, రంపా శంకర్ తదితరులతో పాటు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతున్నట్లు నాయకులు తెలిపారు.

# కేసుల సత్వర పరిష్కారానికి.. ఈనెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్

## –మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సుబ్రహ్మణ్యం గారు



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** జాతీయ మెగా లోక్ అదాలత్ ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్నామని, జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని ది మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సుబ్రహ్మణ్యం గారు అన్నారు. ఆయన స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు బిల్డింగ్ నందు హాల్లో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్లో రాజీ పడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందన్నారు. జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్ వాసుదేవ్ గారు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. గాయత్రి గారు, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్క్లాస్ మేజిస్ట్రేట్ డి. అరుంధతి గారు మరియు డివిజన్ లోని పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి
- కోలాహలంగా గుడివాడ బాలోత్సవాల ప్రారంభం..

దేశభక్తి గీతాలు, వ్యాస రచన, కార్టూన్లు, వక్తృత్వం, లఘు నాటిక విభాగాలలో పోటీలు..





**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి జీవితంలో స్థిరపడేలా ఉన్నస్థాయికి ఎదగాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. గాయత్రి గారు సూచించారు. శనివారం ఉదయం స్థానిక మాంటిసోరి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గుడివాడ బాలోత్సవాలు 2025 కోలాహలంగా ప్రారంభమయ్యాయి. తొలుత ముఖ్య అతిథి గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. గాయత్రి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్మా గాంధీ మరియు పొట్టి శ్రీరాములు గారి విగ్రహాలకు పూలమాలలు వేశారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు సనకా సుబ్బారావు అధ్యక్షత వహించగా గుడ్లవల్లేరు డైట్ కళాశాల విశ్రాంత ఆచార్యులు మన్యం వీరగంగ ఆంజనేయులు ప్రారంభగీతం ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జడ్జి గాయత్రి మాట్లాడుతూ జీవితానికి చదువు చాలా ముఖ్యమని పిల్లలు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని మనకు ఎంతో ఇస్తున్న తల్లిదండ్రులకు గురువులకు విలువ ఇచ్చి ఈనాటి సమాజంలో ఉన్న కొన్ని వింత పోకడలకు దూరంగా ఉండాలని సమాజానికి మేలు జరిగే విషయాలలో పాలుపంచుకోవాలని ముఖ్యంగా సెల్ ఫోన్లో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి మన వంతు కొంతైనా తిరిగి ఇవ్వాలని అన్నారు. అనంతరం దేశభక్తి గీతాలు, వ్యాస రచన, కార్టూన్లు, వక్తృత్వం, లఘు నాటిక విభాగాలలో పోటీలు జరిగాయి. పై కార్యక్రమాల్లో గుడివాడ బాలోత్సవం గౌరవ అధ్యక్షులు క్వాలిటీ ఫీడ్ ఎండి కోగంటి ఆంజనేయులు, రిటైర్ జిల్లా జడ్జి అన్నవరపు కోటేశ్వరరావు, ఎమ్మీఓ –2 సిహెచ్ రజిని, గుడివాడ ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ కోదండరామయ్య, డా॥ మాగంటి శ్రీనివాస్, డా॥ బండారు శ్యాంకుమార్ మరియు వివిధ మండలాల విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులు మరియు విశ్రాంత ఉద్యోగులు న్యాయ నిర్ణయతలు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు కొండంత అండ

- ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం
- బాధిత కుటుంబానికి రెండు లక్షల బిఎంజెజెబివై చెక్కు

అందించిన పండ్ల వర్తక సంఘు అధ్యక్షుడు గోకరకొండ బలరాం, పోస్టల్ అధికారులు



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** అసంఘటిత కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కొండంత అండగా నిలుస్తుందని గుడివాడ పట్టణ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకర కొండ బలరాం పేర్కొన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన పండ్ల వర్తక సంఘ సభ్యుడు గుంట్రెడ్డి తిరుమలరావు కుటుంబ సభ్యులకు, రైతు బజార్ వద్ద గల పంటల వర్తక సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రెండు లక్షల బిఎంజెజెబివై చెక్కును బలరాం మరియు పోస్టల్ శాఖ అధికారులు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాన్ని కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుడివాడ పట్టణ పరిధిలోనీ పండ్ల వర్తక సంఘీయుల సంక్షేమానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా బలరాం పేర్కొన్నారు. గుడివాడ పట్టణ పరిధిలోని పండ్ల వర్తక సంఘ సభ్యులందరికీ అధ్యక్షుడు బలరాం సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం యోజన పథకాన్ని కల్పించడం అభినందనీయమని పోస్టల్ శాఖ అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ సీనియర్ మేనేజర్ పులిపాటి గణేష్, పండ్ల వర్తక సంఘ నాయకులు నైనాల చిన్న, పెద్ది రమణ, మోగసాల అప్పన్న, తూము మహేష్, పెద్ది కిషోర్, పిడుగు గోపి, పిడుగు వాసు, గుండు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా సేవ గుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

- వృద్ధాశ్రమానికి తోడ్పాటు నందించిన జీవి అకాడమీ స్కూల్ విద్యార్థులు





**కోదూరు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** మానవసేవే మాధవసేవ అని నమ్మి తన జీవితాన్ని సేవకే అంకితం చేసి ఎందరో అనాధలను చేరదీసి వారికి ప్రేమను పంచిన మాతృమూర్తి మదర్ థెరిసా చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని కోడూరు జీవి అకాడమీ స్కూల్ ప్రిన్సిపల్ దుర్గా అన్నారు. శనివారం నాగాయలంక లోని వృద్ధాశ్రమానికి కోడూరు జీవి అకాడమీ స్కూల్ విద్యార్థులు తీసుకువచ్చిన పండ్లు, బిస్కెట్లు, కూరగాయలు, బియ్యం, వస్త్రాలు, 3000 రూపాయలు నగదు వృద్ధాశ్రమం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జీవి సంస్థల కోదూరు బ్రాంచ్ ప్రిన్సిపల్ దుర్గా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే నలుగురికి సహాయం చేసే అలవాటును అలవర్చుకోవాలనే సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఏ విషయాన్ని అయినా సామాజిక స్పృహతో ఆలోచించి వారి జీవితంలో ముందుకు సాగుతారని మదర్ థెరీసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జీవించి ఆమె బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం

- గుడివాడ మండలంలో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని రైతన్నలకు మేలు చేసి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో నిర్వహించారు. అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు... అనే పంచ సూత్రాలపై రైతులకు ఎమ్మెల్యే రాము రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు "రైతన్న సేవలో – మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు. అనంతరం రైతులకు 30కేజీల మినుము విత్తనాలను ఎమ్మెల్యే రాము రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ, శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, సొసైటీ చైర్మన్ ముసునూరి రాజేంద్రప్రసాద్, ముత్తినేని అమరబాబు, లింగంనేని వీర బసవయ్య, కుటుంబరావు, తుమ్మల రత్నాకర్ రావు, మెరుగుమాల శ్రీనివాసరావు, మాదాల సునీత, సూరపనేని బ్రహ్మం, ఖాకీ బాబూజీ, గుడివాడ శ్రీను, చోరపూడి బుజ్జిబాబు, ఎంపిడిఓ విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ ఎడిఎ కవిత, ఎఓ అనంతలక్ష్మి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ సౌజన్య, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు సన్నాహాలు..

## –డిసెంబర్ 4 నుంచి 11 రోజులపాటు సంబరాలు



**పెడన,నవంబర్ 29 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు డిసెంబర్ 4వ తేదీ నుంచి 11 రోజులపాటు జరగనున్నాయి. ప్రతి సంవత్సరం ఈ సంబరాలు జరుగుతాయి. కార్య నిర్వహణ అధికారి వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందన రావు అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. అమ్మవారికి ఎంతో ఘన చరిత్ర ఉంది. సంవత్సర కాలంగా తమ కోర్కెలు నెరవేరాలని మొక్కుకున్న భక్తులు మొక్కుబడులను తీర్చుకుంటారు. 11 రోజులలో 3, 5,7,9,11 రోజులలో సంబరాలు సంబరాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సంబరాలలో సిడి బొమ్మల ఊరేగింపులు ప్రత్యేకంగా జరుగుతాయి. ఈ సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో విద్యుత్తు వైద్య ఆరోగ్యశాఖ పోలీసు వివిధ శాఖల అధికారులు ప్రత్యేకమైన ఏర్పాటు చేయనున్నారు. పురపాలక సంఘం వారు దేవాలయం వారు వివిధ అంశాలకు సంబంధించి వేలం పాటలను నిర్వహించగా గత సంవత్సరం కంటే అదనపు ఆదాయం లభించింది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలు పెద్దలకు ఆహ్లాదాన్ని కలిగించే వివిధ కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో జీవీ కృష్ణారావు వార్తా ప్రతినిధికి తెలిపారు.

# ఉత్తమ బోధన ద్వారానే ఉపాధ్యానికి మంచి గౌరవం





**హనుమాన్ జంక్షన్,నవంబర్ 29 (వార్తాప్రభ) :** వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తూ నేడు పదవి విరమణ చెందుతున్న మానుకొండ రమణ గోపాల్ ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడని పలువురు ఆయన సేవలను కొనియాడారు. విజయ్ కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మానవతా రాష్ట్ర కార్యదర్శి మారు బోయిన కోటేశ్వరావు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్,గుండపనేని ఉమా వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా డెవలప్మెంట్ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్, మాజీ ప్రధానోపాధ్యాయులు లలితా కామేశ్వరి, కర్ర వరప్రసాద్, రామకృష్ణ, వి ఎల్ కె ఘోష, వి కేశవ నారాయణ, తోట నాగేశ్వరరావు, జెవివి సభ్యులు దారపురెడ్డి భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులందరూ రమణ గోపాల్, విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు.

# మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఇమామ్ మౌజాన్ లకు ఏడాది గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల ముస్లిం మత పెద్దల హర్షం..

థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం... నిర్వహించిన మైనార్టీ నాయకులు



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో మైనార్టీ సోదరుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రాష్ట్రంలోని మసీదుల ఇమామ్, మౌజన్లకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 12 నెలల గౌరవ వేతనాలను విడుదల చేయడంతో గుడివాడ టిడిపి కార్యాలయంలో మైనార్టీ నాయకులు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా థాంక్యూ సీఎం సార్.. థాంక్యు ఎమ్మెల్యే సార్.. నారా హమారా టిడిపి హమారా అంటూ ఫ్లకార్డులు పట్టుకొని మైనార్టీ నేతలు నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రామును ముస్లిం సాంప్రదాయం ప్రకారం మైనార్టీ నాయకులు సత్కరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని మసీదుల ఇమామ్ లకు, మౌజాన్లకు సీఎం చంద్రబాబు ఏడాదికాల గౌరవ వేతనాన్ని ఒకేసారి విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా జరిగిన సభలో మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి మంచి ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ రావాలని పలువురు మైనార్టీ నేతలు ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే, విజనరి అయిన సీఎం చంద్రబాబు వ్యవస్థలను గాడిలో పెట్టడమే కాకుండా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నారన్నారు. రెండు అంతస్తులు షాదీ ఖానా భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అతి త్వరలో నిధులు మంజూరు కానున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, సయ్యద్ జబీన్, రఫీ, సర్దార్ బేగ్, కరిమ–ుల్లా, అబ్దుల్ సత్తార్, షేక్ జానీ, నూర్, లాల, ప్రభుత్వ ఖాజీ ఖలీల్ రెహమాన్, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత గురువులు, మసీదుల ఇమామ్ లు, మౌజాన్లు, పలువురు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ సైక్లోథాన్ నిర్వహణకు ప్రభుత్వ అధికారులతో యలవర్తి సమీక్ష..



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఈనెల 30వ తేది ఆదివారం నిర్వహించనున్న సైక్లోథాన్–2025 గురించి శనివారం ఎన్.టి.ఆర్. స్టేడియంలో స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, 1 టౌన్ సి.ఐ., 2 టౌన్ సి.ఐ. మరియు ఇతర పోలీసు అధికారులతో, ఆర్.టి.సి. డి.యమ్.తో ఐ.యమ్.ఎ సభ్యులతో మరియు సైక్లోథాన్ సభ్యులతో సమీక్షా సమావేశము నిర్వహించినారు. ఈ సమావేశములో ట్రాఫిక్ నియంత్రణ మరియు సైక్లింగ్ చేసేటప్పుడు పాల్గొను వారికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించినారు. పోలీసు వారికి సమర్ధవంతముగా ట్రాఫిక్ నియంత్రిస్తూ చేయవలసినదిగా ఆదేశించి నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మరియు సైక్లింగ్ చేసేవారికి కూడా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయవలసినదిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం సంయుక్త కార్యదర్శి, కిలారపు రంగ ప్రసాద్, స్టేడియం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డా॥ పొట్లూరి వంశీ కృష్ణ, నర్రా రత్నశేఖర రావు, జీవిత సభ్యులు అడుసుమిల్లి శ్రీనివాస రావు, ప్రొఫెసర్ వీరేంద్ర, సైక్లింగ్ క్లబ్ సభ్యులు, గుడివాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు మరియు ఈగల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన పారిశ్రామిక వేత్త పుట్టగుంట



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 29 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల కేంద్రమైన బాపులపాడు (హనుమాన్ జంక్షన్) జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు విద్యాదాత పుట్టగుంట సతీష్ కుమార్ అతి ముఖ్యమైన విలువైన స్టడీ మెటీరియల్ బహుకరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తేవి శ్రీనివాస్, గన్నవరం నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ చలమలశెట్టి రమేష్ బాబు,పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుంకర సుభాష్ చంద్రబోస్ పాఠశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి వీరమాచినేని సత్య ప్రసాద్ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కినేని రాఘవేంద్ర రావు మరియు డీ వీ కె ప్రసాద్, రేవిణిశెట్టి జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నదాన పథకానికి విరాళం



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద –జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం దూరప్రాంత భక్తులకు నిర్వహించబడే శాశ్వత అన్నదానం పథకమునకు గుడివాడ వాస్తవ్యులు లక్ష్మీ కంప్యూటర్స్ అధినేత పొట్లూరు గోపాలరావు మరియు కుటుంబ సభ్యులు రూ.10,116/– అక్షరాలా పదివేల నూట పదహారు రూపాయలు చెక్కును అందజేసి ఉన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేశారు. సదరు చెక్కును దేవస్థానం పేరును గల బ్యాంకు నందు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం ఫిక్సడ్ డిపాసిట్ గా జమ చేయబడునని ఈ.ఓ. పేర్కొన్నారు. విరాళదాతకు శ్రీ స్వామివారి శేష వస్త్రం మరియు ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకస్వామి వేదాంతం అప్పలాచార్యులు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ (చిట్టిబాబు) సభ్యులు వేదాంతం కృష్ణవేణి, 32వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ చందు శ్రీనివాసరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ అర్బన్ బ్యాంక్ అఫిషయల్ పిఐసిగా కృష్ణకాంత్



**గుడివాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** స్థానిక బసుస్టాండ్ ఎదురుగా ఉన్న ది గుడివాడ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ (పి–ఐసిగా) డిఆర్ డిఎల్సిఓ వి. కృష్ణకాంత్ శనివారం సెక్రటరీ, సిఇఓ టిఎస్ఎస్ఆర్ చౌదరి నుండి భాద్యతలను స్వీకరించారు. అయనకు బ్యాంక్ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ ది గుడివాడ కో–ఆపపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బ్యాంక్ను లాభాలబాటలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు.

# సివిల్ సప్లై గోడౌన్ పరిశీలించిన ఆర్డిఓ



**విస్సన్నపేట,నవంబర్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సివిల్ సప్లై గోడౌన్ ను ఆర్డీవో మాధురి పరిశీలించారు . సరుకు వ్యత్యాసాలను ప్రత్యక్షంగా ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఆర్ ఐ సుజాత పాల్గొన్నారు.

# థాలసీమియా చిన్నారులకు రెడ్ క్రాస్ శుభవార్త






**విజయవాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** "ఆపదలో ఉన్నవారికి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ రక్తం అందించి ప్రాణాలను కాపాడటం ప్రశంసనీయమైనది. అంతేకాకుండా థాలసీమియా చిన్నారులకి నెలనెలా ఉచితంగా రక్తం అందించడమే కాకుండా వారికి రెడ్ క్రాస్ బ్లడ్బ్యాంక్లోనే ఉచితంగా రక్తం అందించడం రెడ్ క్రాస్ సేవా దృక్పథానికే నిదర్శనం. థాలసీమియా చిన్నారులకి కేవలం రక్తంతో ప్రాణాలను నిలబెట్టడమే కాకుండా త్వరలో బోన్మేరో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా ఆ వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించే దిశలో రెడ్ క్రాస్ కృషి చేయడం అమోఘం" అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాఃఎ లక్షీశ కొనియాడారు. శనివారం విజయవాడ గాంధీనగర్లోని రోటరీ రెడ్ క్రాస్ బ్లడ్బ్యాంక్లో థాలసీమియా పిల్లలకి ఉచితంగా రక్తం ఎక్కించే కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఇదే సమయంలో ఆయన మాట్లాడుతూ థాలసీమియా క్యూర్ విషయంలో కూడా వైద్యశాస్త్రం ఎంతో ప్రగతి సాధించిందని, బోన్మేరో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా శాశ్వతంగా దానికి క్యూర్ చేయవచ్చని అన్నారు. దీనికి ఉదారంగా తమ సహాయం అందించడానికి ముందుకు వచ్చిన విజయవాడలోని హెచ్.సి.జి. సెంటర్లోని హెమటాలజీ విభాగం వారికి ఆయన ధన్యవాదాలు తెలియచేసారు. కలెక్టరుగారు రెడ్ క్రాస్ బ్లడ్బ్యాంక్లోని అన్ని విభాగాలని సందర్శించారు. అన్నీ ఆధునిక వసతులు ఉండి సురక్షితమైన రక్తాన్ని అందుబాటు ధరలో అందిస్తున్న రెడ్ క్రాస్ సేవలని ప్రతి ఒక్కరూ పొందాలని కోరారు. ఈ సందర్భంలో ఆయన రెడ్ క్రాస్ ఆవరణలో మొక్కనాటి తమ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఎన్టీఆర్ జిల్లా ఛైర్మన్ డా?సమరం, వైస్ ఛైర్మన్ డా? వెలగా జోషి, సెక్రటరీ ఇ. చిట్టిబాబు, హిమటాలజిస్ట్ డా? అమరనాథ్, బ్లడ్బ్యాంక్ ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ డా?మదనమోహన్, ఇంకా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్స్, పురప్రముఖులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ కు యాదవ ఉద్యోగ సంఘ నేతల శుభాకాంక్షలు

**హైదరాబాద్,నవంబర్ 29 (వార్తాప్రభ) :** జూబ్లీ హిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ వల్లాల కి అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ బంధువులు పెద్ద ఎత్తున సంబరాల మధ్య శుభం కన్వెన్షన్ జరిగింది. ఈ సంబరాలలో తెలంగాణ యాదవ్ అఫిషియల్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెబోయిన కృష్ణ యాదవ్, ప్రధానకార్యదర్శి చోళ ఓంప్రకాశ్ యాదవ్, కోశాధికారి, పూర్వం బ్రహ్మానందు యాదవ్, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.



# సైన్స్ ఫేర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిర్మలా విద్యార్థుల ప్రతిభ





**విజయవాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** విజయవాడలోని నిర్మల హైస్కూల్లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫేర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి పటమట సీఐ పావన కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రెవరెండ్ సిస్టర్ బ్లాంచ్ డి'మెల్లో పాల్గొనగా, ప్రిన్సిపాల్ సిస్టర్ గిబి ఆంటోని విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని అభినందించారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్, కంప్యూటర్, ఆర్ట్ , క్రాఫ్ట్ విభాగాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, ప్రతి విభాగం నుంచి విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్ను సిద్ధం చేశారు. ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల కళాత్మక ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఫేర్ను విజయవంతంగా నిర్వహించినందుకు కరస్పాండెంట్ సిస్టర్ రోబిల్ మాథ్యూ అభినందించారు. విద్యార్థుల తల్లి దండ్రులు పెద్దయెత్తున కార్యక్రమానికి హాజరయ్యారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి

● యల్ .బి ఆర్ .సి ఇ లో జె.యన్ .టి.యు.కె సెంట్రల్ జోన్ వాలీ బాల్ టోర్నమెంట్ పోటీలు







**మైలవరం,నవంబర్ 29 (వార్తాప్రభ) :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి అన్నారు.కళాశాలలో ఈ నెల 29 నుంచి 30 వ తేదీ వరకు జె.యన్.టి.యు కాకినాడ సెంట్రల్ జోన్ వాలీ బాల్ ఇంటర్ కాలిజియేట్ పోటీలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి ,చారిటబుల్ ట్రస్టీ డా.లకిరెడ్డి హనిమిరెడ్డి , డా.జి.పి.రాజు, సెక్రటరీ, JNTUK,ICT, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ముఖ్య అతిథులుగా విచ్చేసారు.పోటీలను లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు చదువులో, క్రీడలలో ముందుంటారని కళాశాల లో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. జె.యన్.టి.యు కాకినాడ సెంట్రల్ జోన్ వాలీ బాల్ టోర్నమెంట్ లో ఆయా జిల్లాలకు చెందిన 44 ఇంజనీరింగ్ కళాశాలల వాలీ బాల్ టీమ్ లు పాల్గొంటున్నాయని తెలిపారు. డా.జి.పి.రాజు మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్య త ఇవ్వాలన్నారు. క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారని తెలిపారు. అనంతరం 44 ఇంజనీరింగ్ కళాశాలల వాలీ బాల్ టీమ్ ల నుంచి యూనివర్సిటీ ప్లేయర్స్ ను ఎంపిక చేయనున్నారు.ఈ యూనివర్సిటీ టీమ్ జె.యన్ .టి.యు.కె, కాకినాడ లో డిసెంబర్ 10 వ తేదీ నుంచి జరిగబోయే సౌత్ జోన్ అల్ ఇండియా టోర్నమెంట్ లో పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా యల్.బి.ఆర్.సి.ఇ ఫిజికల్ డైరెక్టర్ డా.యన్.వి.రాజ్ కుమార్ వ్యవహరించారు. ఈ టోర్నమెంట్ ప్రారంబోత్సవంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కె.రమేష్ రెడ్డి , సెలక్షన్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ , ఎల్.కృష్ణా రెడ్డి,వివిధ విభాగాధిపతు లు, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భగవద్గీత గోల్డ్ మెడలిస్టు ధరణి



**పెడన,నవంబర్ 29 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన చిట్టూరి రామారావు రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె ధరణి లక్ష్మి (ధరణి) మైసూర్ గణపతి సచ్చిదానంద స్వామీజీ ట్రస్టు వారు నిర్వహించిన ఆన్లైన్ భగవద్గీత పోటీలలో ఉత్తీర్ణురాలై స్వామీజీ వారి ఆశ్రమం నందు చిట్టూరి ధరణి గోల్డ్ మెడల్ అందుకుంది. ఇటీవల నిర్వహించిన పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి వేడుకల్లో భాగంగా పెడన సత్యసాయి సమితి వారు నిర్వహించిన ఒక కార్యక్రమంలో భగవద్గీత గోల్డ్ మెడలిస్ట్ ధరణి సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఒక ఆశయంతో భగవద్గీత లోని శ్లోకాలు అర్థం పరమార్థం ఎంతో చక్కగా భక్తులకు వివరించి అందరి మన్ననలు పొందిందని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) అన్నారు. పెడన శ్రీ వాసవి క్షేత్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో ధరణికి పుష్పగుచ్చం ఇచ్చి శ్రీ వాసవి మాత కండువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాలకే దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ పరీక్షలన్నీ వ్రాసి ఉత్తీర్ణురాలై అందరి ప్రశంసలు అందుకొని ప్రస్తుతం మచిలీపట్నం శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న ధరణి సంగీతం కూచిపూడి నృత్యం కోలాటం ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు పర్వదినాలలో ముగ్గులు వేయడం దేవుళ్లకు వివిధ అలంకారములు చేయడంలో మంచి ప్రతిభ ఉన్న ధరణి తన తోటి వారికి ఆదర్శం కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అంటూ మన ధరణి ఆర్యవైశ్యుల ఆణిముత్యం అని ప్రశంసించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో విద్యా ఆధ్యాత్మిక కళా సాంస్కృతి రంగాల్లో ధరణి మరిన్ని విజయాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి కార్యవర్గ సభ్యులు బూరగడ్డ అరుణ సభ్యులు జూపూడి మల్లేశ్వరి తుమ్మలపల్లి కళాదేవి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత తదితరులు ధరణిని అభినందించారు.

# ఆలయ ఈఓ సత్యనారాయణకు ఘన వీడ్కోలు

– నూతన బాధ్యతలు స్వీకరించిన రాపాక శ్రీనివాస్..



**కాకినాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో ఉన్న శ్రీ మందేశ్వర శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానాల కార్యనిర్వాహణాధికారి జె. సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సత్యనారాయణ గత ఆరు సంవత్సరాలుగా ఈ ఆలయాలకు కార్యనిర్వాహణాధికారిగా పనిచేశారు. ఈ కాలంలో ఆలయ అభివృద్ధి పనులు, ధార్మిక కార్యక్రమాల విస్తరణ, నిర్వహణ వ్యవస్థ సమర్థత పెంపు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ నిర్వహణను చక్కదిద్దడంలో ఆయన చూపిన కర్తవ్య నిబద్ధతను అందరూ ప్రశంసించారు.

**కొత్త ఈఓగా రాపాక శ్రీనివాస్ బాధ్యతలు..** ప్రస్తుతం సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి దేవాలయం ఇంచార్జి కార్యనిర్వాహణాధికారిగా పనిచేస్తున్న రాపాక శ్రీనివాస్కు అదనపు బాధ్యతగా ఇంద్రపాలెం శ్రీ మందేశ్వర–శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయాల ఈఓగా నియామకం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు. పదవీ విరమణ సందర్భంగా జె. సత్యనారాయణకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా, బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు మాట్లాడారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు మరువలేనివి. ఆలయ అభివృద్ధి%–%శుభ్రీకరణ పనులు, భక్తులకు అనుకూల వాతావరణం కల్పించడం వంటి విషయాల్లో ఆయన చేసిన కృషి విశేషం అని పేర్కొన్నారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ సేవ చేయడం నా భాగ్యంగా భావిస్తున్నానన్నారు. ఈ ఆరు సంవత్సరాలు ఎంతో సంతృప్తికరంగా గడిచాయనీ, సహకరించిన అధికారులు, సిబ్బంది, భక్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోలు కె నాగేశ్వరరావు, ఎన్ఎన్ వీరభద్రరావు, ఆర్ రాజేశ్వరరావు, వి ఫణీంద్ర కుమార్, సోమరాజు, శివ బాబు, వేణు, లక్ష్మణ్, శ్రీనివాస్ , దేవాదాయ సిబ్బంది సిహెచ్ రాజు, ఎస్ రాజ్ కుమార్, కళ్యాణ్, లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెడనలో సెంట్రల్ లైటింగ్ పోల్స్ ప్రారంభం



**పెడన,నవంబర్ 29 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ఆదేశాల మేరకు పెడన పట్టణ ప్రధాన రహదారి గుడివాడ టు మచిలీపట్నం రోడ్డు లో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు 6.50 లక్షల రూపాయలతో కొత్త గా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పోల్స్ ను 8వ వార్డు సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు మేనేజర్ మట్టా రాజా మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# నాగేశ్వరరావుకు జాతీయస్థాయిలో అవార్డు

## అభినందనీయం: నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



**మిర్యాలగూడ, నవంబర్ 29 (వార్తాప్రభ) :** మిర్యాలగూడ వాసి ఫోటో జర్నలిస్ట్ పుట్ల నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తన స్వగృహంలో, పుట్ల నాగేశ్వరరావును శాలువా, పూలదండ, మెమోంటోలతో సన్మానిం చారు. జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు అభించినట్లు అయిందని, ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నగదు రివార్డ్ కొరకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ అవార్డుతో నాగేశ్వరరావుకు మరింత భాధ్యత పెరిందని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవార్డులు పొందాలని కోరారు.

# పూర్తి అజెండాను ఆమోదించిన కౌన్సిల్



**పెడన,నవంబర్ 29 (వార్తాప్రభ) :** అజెండాలోని 22 అంశాలను కౌన్సి ల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. పురపాలక సంఘం సాధారణ సమావేశం శనివారం మధ్యాహ్నం స్థానిక కౌన్సిల్ హాల్లో శనివారం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశంలో ఎలాంటి చర్చ జరగకుండానే ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా కౌన్సిలర్ కటకం ప్రసాద్ బళ్ల గంగయ్య గరిక ముక్కు చంద్రబాబు పిచ్చిక సతీష్ బాబు మెట్ల గోపి ప్రసాద్ గోపి ప్రసాద్సిరివెళ్ల జయేష్ ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ కాగిత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ అవార్డు గ్రహీతకు మాజీ ఎంఎల్ఏల సన్మానం...





**మిర్యాలగూడ ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఇటీవల పత్రిక రంగంలో చేసిన సేవలకు గాను జాతీయ అవార్డు పొందిన మిర్యాలగూడకు చెందిన పుట్ల నాగేశ్వర్ రావ్ కు మాజీ ఎంఎల్ఏల నల్లమోతు భాస్కర్ రావ్, జూలకంటి రంగారెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ వారు మాట్లాడుతూ ఫొటో గ్రాపర్ గా నాగేశ్వర్ రావు పత్రిక రంగంలో ప్రవేశించి జాతీయ స్థాయి అవార్డ్ స్వీకరించే స్థాయికి ఎదిగడం హర్షించదగిందన్నారు.నాగేశ్వర్ రావు భవిష్యత్ లో ఉన్నత స్థాయి కి ఎదిగి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమములో చేగొండి మురళీ యాదవ్, బాలాజీ నాయక్ షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# నవ గ్రహాల పునః ప్రతిష్ట..



**పెనుగంచిప్రోలు, నవంబర్ 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం నవగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమం అర్చకుడు పరాంకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం భక్తులు సహకారంతో అన్నదానం నిర్వహించారు...

# కాకులపాడు లో ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

**-ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 29 (వార్తాప్రభ) :** ప్రజలకు చేరువగా సుపరిపాలన లక్ష్యంగా ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక ట్రావ్ అన్నారు. శుక్రవారం రాత్రి బాపులపాడు మండలం కాకులపాడు లో ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు శాసనసభ్యులు యార్లగడ్డ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది అర్జీలు వచ్చాయి.వీటిని నిర్దేశ గడువులోగా త్వరితగతిన పరిష్కరించాల ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో మండల స్థాయిలోనూ, నియోజకవర్గ స్థాయిలోనూ పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు.అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా కాకులపాడు గ్రామంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అర్జీలు సమర్పించిన వారికి సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వర రావు,జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నర్సయ్య, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, ఏ ఎం సి వైస్ చైర్మన్ వేంకటేశ్వరరావు, మున్నంగి శేషగిరి రావు, గార్లపాటి రాజేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్,అన్నే చైతన్య,చలసాని శ్రీనివాసరావు, ఆళ్ళ గోపాలకృష్ణ, గుండపనేని ఉమా వరప్రసాద్.వేగిరెడ్డి పాపారావు, అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగా ముందుగా కాకులపాడు సత్యన్నారాయణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు 25 లక్షల రూపాయలు బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు యాజ్ఞవరపు శ్రీనివాసరావు, సి ఈ ఓ వీరపనేని రాజా, దంటగుంట సర్పంచ్ యజ్ఞవరపు రంగారావు, ప్రత్తిపాటి ప్రమీల రాణి, ఎం డి ఓ కే.జోగేశ్వర రావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188